ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

File Copy
Dep... f ...ation and Public Relation, Hyd. A. P.

ఉదయం ★ ★ Regd: A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

అదృష్ట జాతకులు

బాంకాక్, జూలై 9

శుక్రవారంనాటి రాత్రి బొంబాయి సమీపంలో కూలిపోయిన ఆలిటాలియా విమానంలో ప్రయాణం చేయవలసి ఉన్న 27 మందిని అదృష్ట దేవత అనుగ్రహించింది. 30 మంది సీట్లు రిజర్వుచేసుకోగా ముగ్గురు మాత్రమే బాంకాక్ విమానాశ్రయానికి వచ్చి విమానం ఎక్కినట్టు విమానాశ్రయం అధికారులు తెలిపారు. (ఎ. పి.)

ఎనిమిదిసార్లు 'పునర్జన్మ'

పాన్ ఫ్రాన్సిస్కో, జూలై 9

హృద్రోగం వల్ల బాధపడుతున్న జార్జ్ ఆర్గిరిస్ అనే వ్యక్తి ముప్పావు గంటలో 8 సార్లు మరణించి మళ్ళీ జన్మించాడు. ఎలక్ట్రిక్ షాక్ చికిత్స ద్వారా కృత్రిమ శ్వాసపూరణం ద్వారా ఈ రోగికి ప్రాణంపోయడం వల్ల గండాలు గడిచాయని సానికా ఆస్పత్రి డాక్టర్ ఎడ్మండ్ స్పేలర్ చెప్పారు. (రాయిటర్)

110359

సంపుటి: 2 సంచిక: 265 ★ సికిందరాబాద్, 10-7-1962 మంగళవారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

'రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా మిశ్రమమంత్రివర్గం కొనసాగితీరుతుంది'

కేరళనాయకులతో సుదీర్ఘచర్చల అనంతరం కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటన

సుస్థిర ప్రభుత్వం ఉండడం అత్యంత అవసరమని వివరణ

ట్రివేండ్రం, జూలై 9

ఉభయ పక్షాలకు చెందిన మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు క్రమరీతిగా హెచ్చుపెరిగిపోవడం మూలాన సంక్షోభ పరిస్థితుల నెదుర్కొనవలసి వచ్చిన కేరళ కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు మిశ్రమ మంత్రివర్గం రాష్ట్ర సమగ్ర శ్రేయస్సు దృష్ట్యా ముందు కూడా కొనసాగ గలదని కేంద్ర హోమ్‌శాఖ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు

మంత్రుల్లో విభేదాలు గ్రూపుల కారణంగా ఏర్పడిన రాజకీయ పరిస్థితిని గురించి తెలుసుకోవడానికి శ్రీ శాస్త్రి ఇక్కడికి వచ్చిన వాటికంటి మరూరు వంద మందిని కలుసుకొని మాట్లాడిన తర్వాత రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉండవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

పార్టీ శాసనసభా విభాగం, సంస్థా విభాగం రెంటితోనూ సుదీర్ఘమైన చర్చలు జరిపిన అనంతరం శ్రీ శాస్త్రి నేడు రాజ్ భవన్‌లో పత్రికా ప్రతినిధులకు ప్రకటన జారీ చేసారు.

శ్రీ శాస్త్రి నిన్న గవర్నర్ శ్రీ వి. వి. గిరితోనూ ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్లేతోనూ సంప్రతింపులు జరిపారు.

రాత్రి సుమారు 11-30 గంటలకు కన్యాకుమారి నుంచి రావటంతోనే కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు ఉపముఖ్యమంత్రి అయిన శ్రీ ఆర్. శంకర్ ఇంకా అతని పక్షపు మంత్రివర్గ అమచరులతో కలిసి మాట్లాడారు ఆ సమాలోచనలో శ్రీ సి. కె గోవిందన్ నాయర్ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు; శ్రీ సి యం. స్టీఫెన్ ప్రధాన కార్యదర్శి కూడా పాల్గొన్నారు. ఆ సమావేశం నేడు ఉదయం రెండు గంటల వరకు కొనసాగింది చర్చలు నేడు ఉదయం మళ్ల ప్రారంభమై మధ్యాహ్నంవరకు కొనసాగినవి.

సమయానికి ముందే హాజరైన పత్రికా ప్రతినిధులతో ఈ సమావేశం కారణంగానే మధ్యాహ్నం రెండు తర్వాత శ్రీ శాస్త్రి మాట్లాడవలసి వచ్చింది

శ్రీ శాస్త్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మిశ్రమ మంత్రివర్గం నిర్వహణపట్ల విమర్శలు ఉన్నప్పటికీ దానిని కొనసాగించటానికి మనం ప్రయత్నించవలసి ఉంటుందని అన్నారు.

మిశ్రమ మంత్రివర్గం సాఫీగా కొనసాగేలా చూడటానికి శ్రీ శాస్త్రి ప్రజాసోషలిస్టు ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్ళే, కాంగ్రెస్ ఉప ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్, మరి ఇద్దరు కాంగ్రెస్ మంత్రులు శ్రీయుతులు పి.టి. చాకో పి. ఉమర్ కోయాలతో ఒక కమిటీని వేశారు

వివాద గ్రస్తాంశాలుగా పరిణమించగల ప్రభుత్వ విధానాలకి సంబంధించిన విధానాంశాలను ఆ కమిటీ స్థాయిలో ముందు చర్చించటం జరుగుతుంది.

కొన్ని శాఖల కేటాయింపు విషయమై శాను ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్లేతో సంప్రతించినట్టు శ్రీ శాస్త్రి తెలియజేశారు.

అవినీతికి సంబంధించిన ఆరోపణలు రాగానే వెంటనే తుణ్ణంగా విచారణ జరిపించాలని ఇందుకు ప్రాథమికంగా బాధ్యత ముఖ్యమంత్రి అనుచరులదై వుంటుందని, తీవ్రమైన ఆరోపణలున్నప్పుడు వాటిని ప్రధానమంత్రికి నివేదించటం "సముచితం" గా వుంటుందని శ్రీ శాస్త్రి అన్నారు.

ఉమ్మడిగా ముత్తం రాష్ట్రాన్ని ప్రభావితం చేయగల సమస్యలను పరిశీలించి ప్రభుత్వాధినేతలతో ఇవ్వడానికి గాను వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన ఒక సంఘాన్ని నియమించాలని కూడా శాను సూచించినట్టు ఆయన తెలిపారు.

తనకు రాష్ట్రమంత్రులకు మధ్య జరిగిన సంప్రదింపులలో ప్రభుత్వ వ్యవస్థను అభివృద్ధిపరచనలసిన అవసరంవిషయమై అంగీకరించడం జరిగిందని కూడా ఆయన తెలిపారు.

వీలైనంత ఉత్తమరీతిలో నిర్వహించబడగలుగడానికి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కావలసిన హంగులను సమకూర్చవలసి వుంటుందని కూడా ఆయన అన్నారు.

మిశ్రమ మంత్రివర్గంలో గల కాంగ్రెసు మంత్రులలో అభిప్రాయ భేదాల్ని తొలగించి గ్రూపు తత్వాన్ని అంత మొందించడానికి శాను కేరళకు వచ్చిన ఉద్దేశం మాటికి నూరుపాళ్ళు పూర్తిగా పోయినప్పటికీ తొంభై పాళ్లు సంతృప్తి కలిగిందని తన రాకవల్ల వస్తుశానికి పరిస్థితిని కొంతవరకు మెరుగుపరుస్తుందని శ్రీ శాస్త్రి అన్నారు.

"బెంగాల్ ప్రభుత్వ విధానాలలో మార్పులేదు"

పదవీ స్వీకారానంతరం నూతన ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, జూలై 9

డాక్టర్ రాయ్ స్థానంలో నూతన ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారంచేసిన శ్రీ పి. సి. సేన్ తర్వాత ఒక ప్రకటన చేస్తూ తాము డాక్టర్ రాయ్ అవలంబించిన విధానాలనే అనుసరిస్తామన్నారు.

ముఖ్యమంత్రిగా తొలి పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ సేన్ భారత ప్రభుత్వ విధానాలలో మార్పు జరిగితే తప్ప బెంగాల్ ప్రభుత్వ విధానాలలో మార్పే మీ రేమీ జరగబోదని అన్నారు.

శ్రీ సేన్ నాయకత్వంలో నూతన మంత్రి వర్గంచేత గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడు నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేయించారు.

యు. ఎన్. ఐ.

మొరార్జీ దేశాయ్ జెనీవా రాక

జెనీవా జూలై 9

నేడిక్కడ ప్రారంభంకానున్న సమితి ఆర్థిక పారిశ్రామిక మండలి సమావేశంలో తమదేశం ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించడానికై భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ బ్రస్సెల్స్ నుంచి గత రాత్రి యిక్కడకు వచ్చారు.

బెల్జియంలో భారత రాయబారి శ్రీ వి. లాల్. భారత ప్రభుత్వ ఆర్థిక ప్రధాన కార్యదర్శి శ్రీయల్. కె ఝా శ్రీ దేశాయ్ వెంట వచ్చారు. ఇక్కడి భారత దౌత్య కార్యాలయ అధికారులు లాహోస్ సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ ఆర్థర్ లాల్ విమానాశ్రయంలో దేశాయ్‌కి స్వాగతం చెప్పారు.

[ఎ. యఫ్. పి.]

ఆత్యున్నత గగనపథం నుంచి అణ్వస్త్ర ప్రయోగం

యావత్ప్రపంచంకాదంటున్నా అమెరికాసాహసం

హోనోలులు, జూలై 9

యావత్ప్రపంచం వ్యతిరేకించినప్పటికీ సరకు చేయకుండా పసిఫిక్ ప్రాంతంలోని జాన్స్టన్ దీవిపై అంతరిక్షంలో అమెరికా ఇది వరకెన్నెడూ ప్రయోగించ నంత పెద్దదైన అణ్వస్త్రాన్ని నేడు ప్రేల్చినది.

ఈ ప్రయోగ కార్యక్రమానికి సంబంధించిన అధికారులు ప్రకటన ఏదీ చేయలేదుగాని ప్రయోగ సమయంలో ఉద్భవించే బ్రహ్మాండమైన మెరుపు ఇక్కడికి కానవచ్చినది.

ఈ ప్రయోగం భూమికి 200 మైళ్ళ ఎత్తుపై జరిగినది ప్రయోగ ప్రాంతానికి 750 మైళ్ళ దూరంలో ఉన్న హవాయి పట్టణ ప్రజలు ఆ మెరుపును చూడగలిగారు.

ఇది అమెరికా సూపర్ ప్రయత్నం ఇంతకు ముందు రెండు ప్రయత్నాలు విఫలమైనాయి.

అస్సాం వరదలు తగ్గుముఖం

షిల్లాంగ్ జూలై 9

బ్రహ్మపుత్రా నదిపై బూహర్ వద్ద ప్రమాద సీటిమట్టం నిన్న సాయంత్రమంచి తగ్గుతూ ఉన్నది. నేటి ఉదయానికి నీటి మట్టం 840.70 అడుగులు. కేంద్ర ఉపమంత్రి శ్రీ విజయచంద్ర భగవతి రాష్ట్రపతి నెహ్రూ మంత్రి రోజాంతాస్ ఇతర కాంగ్రెస్ నాయకులు నేడు వరద ప్రాంతాలను సందర్శించారు

మాస్కోమహాసభ ప్రారంభం

మాస్కో, జూలై 9

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో మాస్కోలో ప్రారంభమైన ప్రపంచ నిరాయుధీకరణ శాంతి మహాసభలు మొదట కొంత మందకొడిగా ఉన్నప్పటికీ పెసిఫిక్ తీరాన అత్యున్నత గగన మథంలా అమెరికా నిర్వహించిన అణ్వస్త్రపరీక్ష సభలో కొంత వేడిని పుట్టించింది. ఈ వార్తా తెలియగానే "మహాసభకు" ఇది ఒక కానుక" అని ప్రావ్దా రాజకీయ వ్యాఖ్యాత పేర్కొన్నారు. కమ్యూనిస్టు ప్రచార సాధనాలు రెండూ ఈ వార్తనే అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రచురించాయి.

ఒకరితరువాత ఒకరు విలేఖరులంతా మాస్కో రేడియో ప్రకటనకు నిరసీస్తూ "అమెరికా యుద్ధప్రియులు, అమెరికా నేరస్తులు అమెరికా అణ్వాయుధోన్మాదులు" అను ప్రకటనను విన్నారు.

అమెరికా చేసిన ఈ అణ్వస్త్రపరీక్ష శాంతిమహాసభలో పాల్గొన్న ప్రతినిధులు, నిరాయుధీకరణ శాంతిసాధనలకు అమెరికన్ వరాలకు వ్యతిరేకంగా పోరు సల్పే అవకాశాన్ని ఉత్పన్నం చేసింది.

జూలై 8 వ తేదీన ముఖ్యమంత్రి సంజీవరెడ్డి మంజీరా బ్యారేజికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

సోషలిజానికి అనుగుణ్యంగా సమగ్ర సహకార శాసనం

ఈనెల 23 న సభలో ప్రవేశపెట్టనున్నట్టు అసెంబ్లీలో ఆర్థికమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 9

రాష్ట్ర సంవత్సరాంతానికి రాష్ట్రంలో గ్రామీణ సహకార సంఘాల సభ్యత్వం 250 లక్షలకు పెరగగలదని దీర్ఘకాల స్వల్పకాలిక ఋణాలక్రింద వ్యవసాయ దారులకు పంచిపెట్టే మొత్తం 30 కోట్ల రూపాయలకు చేరగలదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

సహకార శాఖ ఖర్చుల నిమిత్తం 179 23,500 రూపాయల వర్ధనుమంజూరు చేయాలని అసెంబ్లీని కోరుతున్న, మంత్రి చేసిన సహకార సంఘాలకు ఇతర పారిశ్రామిక సంస్థలకు ఒక ఉమ్మడి కేంద్ర బ్యాంకును ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని కూడా తెలిపారు.

సోషలిస్టు వ్యవస్థా సమాజంలో ప్రముఖ పాత్రవహించగల విధంగా రూపొందించిన సమగ్ర సహకార సంఘాల శాసనం జూలై 23వ తేదీనాడు అసెంబ్లీలో ప్రతిపాదించ బడుతుందని మంత్రి చెప్పారు. నవంబర్ డిసెంబర్ సమావేశంలో అసెంబ్లీ ఆమోదాన్ని పొందగలదని ఆశాభావాన్ని ప్రకటించారు.

ఆంధ్ర, హైదరాబాదు సహకార ఎపెక్స్ బ్యాంకుల వీనీకరణ బిల్లు గెజిట్‌లో ప్రచురించబడినదని వీలైనంత త్వరలో సభలో ప్రవేశ పెట్టబడుతున్నదని మంత్రి అన్నారు.

నాగార్జున సాగర్ ప్రాంత అభివృద్ధికి బృహత్ప్రణాళిక

నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని సహకార ప్రాతిపదికపై అభివృద్ధి పరచడానికి బృహత్ప్రణాళిక రూపొందించదలపెట్టినట్టు మంత్రి వెల్లడించారు. ఆ ప్రాంత వ్యవసాయదారుల అవసరాలను తెలుసుకోడానికి రిజర్వు బ్యాంక్ ప్రత్యేకాధికారి ఒకరు ఆ ప్రాంతాన్ని సందర్శించి నున్నారని అన్నారు. మూసీ ప్రాజెక్టు ఆయకట్టు దార్లకువలెనే నాగార్జునసాగర్ ప్రాంత వ్యవసాయదారులకు కూడా సహాయ సహకరం రూపొందించ బడగలదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాజమండ్రిలో ఒక సహకార మూలు మిల్లును ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు కూడా మంత్రి చెప్పారు.

ఎ.ఎస్.ఎస్. విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు.

గత కొంది సంవత్సరాలలోను సహకార రంగానికి సంబంధించి అతి ముఖ్యమైన విధాన నిర్ణయాల జరిగాయని సహకార కార్యక్రమాలకు నూతన రూపురేఖలు దిద్దామని శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

వ్యవసాయోత్పత్తిని పెంపు చేయడం. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచడం అన్నది మూడవ పంచవర్ష ప్రణాళికకు చెందిన ఆశయాలలో ప్రధానమైనది. ఈ ఆశయానికి అనుగుణంగా రాష్ట్రంలో సహకారాభివృద్ధి నిమిత్తం మనం రూపొందించుకున్న కార్యక్రమాలు సహకార పద్ధతిపై జరిగే పరపతి మార్కెటింగు, వ్యవసాయ కార్యక్రమాల అభివృద్ధి ప్రాధాన్యాన్ని నొక్కి చెపుతున్నాయని ఆయన అన్నారు సహకారాన్ని చెందిన అన్ని రంగాలలోని కార్యక్రమాలకు గాను రెండవ ప్రణాళిక క్రింద వినియోగం రూ 6.11 కోట్లు కాగా మూడవ ప్రణాళిక క్రింద ఈ వినియోగం రూ. 8.59 కోట్లు.

రెండవ ప్రణాళికాంతం నాటికి మన రాష్ట్రంలో వున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు 14 000 84 శాతం గ్రామాలు వీటి క్రింది కు వస్తాయి. ఈ సంఘాలలోని సభ్యుల సంఖ్య 15.89 లక్షలు. అంటే రాష్ట్రంలోని మొత్తం గ్రామీణ జనాభాలో 25 శాతం వీటిలో సభ్యులుగా ఉన్నారన్న మాట. వ్యవసాయ కార్యక్రమాల కోసం రైతులకు సాధారణ వడ్డీ స్వల్పకాలిక మధ్యకాలిక రుణాలు ఫలసాయపు రుణాలు కలుపుకుని 1955-56 లో రు 5 కోట్లు కాగా ఆ మొత్తం క్రమక్రమంగా 1960-61 నాటికి రు. 16.50 కోటకు పెంచబడింది. అప్పటికి నిర్ణయించు కున్న లక్ష్యం రూ. 15.81 కోట్లు.

మూడవ ప్రణాళిక ప్రగతి

మూడవ ప్రణాళిక క్రింద అధికాహారోత్పత్తి కార్యక్రమాల దృష్ట్యా నాణ్యత ప్రణాళికాంతం నాటికి వ్యవసాయదార్ల పరపతి అవసరాలలో కనీసం శాతం వరకైనా తీర్చడం తమ ఆశయంగా పరపతి సహకార సంఘాలు నిర్ణయించుకున్నాయి. ఈ ఆశయాన్ని పురస్కరించుకుని సహకార రంగానికి చెందిన మూడవ ప్రణాళిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యత్వాన్ని పెంచడానికి వుద్దేశిస్తున్నది. రెండవ ప్రణాళికాంతం నాటికి వున్న 15.89లక్షల సభ్యత్వం మూడవ ప్రణాళికాంతంనాటికి40లక్షలకు పెంచబడుతుంది సహకార సంఘాలు సాలీనా సమకూర్చే స్వల్పకాలిక మధ్యకాలిక పరపతీ సౌకర్యాలను అధికం చేయడం కూడ జరుగుతుంది. 1960-61లో యివి అందజేసిన పరపతి సౌకర్యాల మొత్తం రూ. 16.50 కోట్లు ఈ మొత్తం మూడవ ప్రణాళికలోని చివరి సంవత్సరం నాటికి రూ. 60 కోట్లకు పెంచబడుతుంది. ఈ లక్ష్యాల ప్రకారం కర్షక కుటుంబాలలో 66 శాతం యీ సంఘాల క్రిందికి వస్తాయి వారి పరపతి అవసరాలు 33 శాతం వీటివల్ల తీరగలవు.

1961-62లో క్రొత్తగా 762 సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. వీటితో పాటు మొత్తం సంఘాల సంఖ్య 15 676 అవుతుంది. అంటే దాదాపు 90 శాతం వరకు గ్రామాలు ఈ సంఘాల క్రిందికి వచ్చాయన్నమాట సంఘాల న్నిటిలోను కలిపి సభ్యత్వం 18 లక్షలకు మించివున్నది. గ్రామీణ కుటుంబాలలో దాదాపు 30 శాతం వీటి అవధిలోకి వచ్చాయి. ఆ సంవత్సరంలో రూ. 20.33 కోట్ల మేరకు స్వల్పకాలిక మధ్యకాలిక పరపతి సౌకర్యాలు సభ్యులకు కలగ చేయబడ్డాయి. సభ్యత్వం లక్షన్నర పెరిగి లక్షలు పరపతి సౌకర్యాల లక్షన్నర రూ 30 కోట్లు ఈ లక్ష్యాలను వర్తమాన సంవత్సరంలో సాధించడానికి సంకల్పించ బడింది.

రెండవ ప్రణాళికకు చెందిన 6000 సంఘాలు కాకుండా ఆ సంవత్సరంలో అదనంగా 750 సంఘాలను పటువరం

[మిగిలిన పేజీలో]

నిరాయుధీకరణపై తటస్థ రాజ్యాల ప్రతిపాదనలు

ప్రపంచ శ్రేయస్సు దృష్ట్యా అనుసరించడం అవసరమని మాస్కోమహాసభలో శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ ఉద్ఘాటన

మాస్కో, జూలై 9

శ్రీమతి రామేశ్వరీనెహ్రూ భారత ప్రతినిధివర్గం నాయకురాలు ఆఫ్రో ఆసియన్ రాజ్యాల సమైక్యతా సాధకసంఘం భారతశాఖ అధ్యక్షురాలు తటస్థరాజ్యాలు జనివాలోచేసిన నిరాయుధీకరణ ప్రతిపాదనలకు అనుకూలంగా చెడిక్కగ ప్రపంచనిరాయుధీకరణమహాసభలో ప్రసంగిస్తూ నైతికకూటములను తీవ్రంగా ఖండించారు.

అణ్వాయుధయుద్ధమేగనక వస్తేఆధి భయంకరమైనా దావానలంలా వ్యాపించి కోట్లాది జీవాన్ని చుట్టేసుకుంటుందని శ్రీమతి రామేశ్వరీనెహ్రూ అన్నారు.

పెద్ద రాజ్యాలు మానవజాతి ఆక్రందనను ఆలకించాలన్నారామె.

"పరిత్యజించిన అణ్వాయుధాలపై గూడు కట్టుకొన్న శాంతికపోతం విశాలో సరికొత్త చిత్రంగల గుడ్డపైన చక్కగా పాలిష్‌చేసిన చెక్కతో నిర్మించిన వేదికపై నిలిచి శ్రీమతినెహ్రూ మాట్లాడుతూ భయోత్పాత సిద్ధాంతాన్ని ప్రపంచ మేధావులంతా ఖండించాలని మనమంతా సమైక్యంగా ఆశయాన్ని సాధించడానికి పూనుకోవాలని కరతలాధ్వనులమధ్య ప్రకటించారు.

మాజీప్రతినిధి మామ్‌దా పాడియాలా కెమిటా బ్రిటను, అమెరికా, సోవియట్ దేశాలకు అణ్వాయుధ పరీక్షలను నిలిపివేయాలని కోరడానికి ప్రతినిధులను పంపవలసిందిగా చేసిన ప్రతిపాదనను ప్రతినిధులు హర్షధ్వానాలతో ఆమోదించారు.

దేవయ్యా...

ఇది మా తాతగారికి ఇరవై ఏళ్ల క్రితం వ్రాసిన ఉత్తరం; మరిప్పుడాచ్చింది. ఆయన చనిపోయారు గనుక మీరు ఎక్కడికి రిజైస్టర్ చేస్తారో?

ఇటాలియన్ విమాన ప్రమాదం బీభత్స దృశ్యం

ఇంతవరకు బయటకు తీసినమొత్తం మృతదేహాలు 68

జొహన్నెస్‌బర్గ్ జూలై 9

దాదాపు మూడువందల మంది పోలీసులు అతిక్లిష్ట పరిస్థితులలో వర్షమున ప్రాంతం కిరణ్యాలలో నేటి సాయంత్రం శమ అన్వేషణను పూర్తి చేసేవరకు శనివారంనాడు ఆలిటాలియా విమానానికి సంభవించిన ప్రమాదంలో అసువులు బాసిన మరొక 22 మంది ప్రయాణీకుల మృతకళేబరాలను వెతకగలిగారు.

శనివారంనాడు బొంబాయి చేరవలసి యున్న ఈ విమానంలో ప్రయాణం చేస్తుండగా ప్రమాదానికి గురైన 94 మంది మందభాగ్యులలో నిన్న దొరికిన 46 మంది శవాలతో కలసి యివ్వటికి 68 మంది శవాలు దొరికాయి.

మిగతా 24 మంది ప్రయాణికుల శవాలకోసం తిరిగి రేపు ప్రారంభమవనున్న అన్వేషణలో అవసరమైతే మరికొంతమందికి జక్కు పోలీసు బలగాన్ని ఉపయోగించైనా వెతకవచ్చునాని ఇప్పుడు అధికారులను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యల్లో శవాల గురించిన విషయమే

మృతకళేబరాలు ముక్కలు ముక్కలుగా విడిపోవటం వలన వాటిని ఒక చోట చేర్చటమే సాధ్యం కానపుడు శవాలను గుర్తు పట్టటం మనేది అసాధారణ సమస్యగా పరిణమించింది ఈ పరిస్థితులలో ఇప్పటి వరకు ఒకరి శవం మాత్రం గుర్తుపట్టటం జరిగింది. ఈ ప్రయాణికురాలి పేరు కుమారి సుర్తి సేలాన్ని శ్రద్ధగా పరికిస్తున్నారు.

లళా జోషి. ఈమె బొంబాయి కళాశాల విద్యార్థిని, సింగపూర్ నుండి తిరిగి వస్తున్నది.

దాంపత్య పర్యటాగ్రంలో ఆలిటాలియా విమానం కూలి మృత్యువాతపడైన దారుణ ప్రదేశానికి నేటి మధ్యాహ్నం పి. టి. ఐ విలేఖరి చేరేసరికి అడుగు తీసి అడుగు పెట్టటానికి వీలు లేని ఈ కిరణ్యంలో కుండ పోతగా వర్షం కురుస్తున్నా లెక్కచేయక తమ అన్వేషణ కొన సాగిస్తున్న పోలీసుల స్వాధీనంలో. పోర మరణానికిగురైన యాత్రికుల మంది శవాలు మాత్రం కనుపించాయి.

ఇదే సమయాన ఆ చుట్టుపట్ల అరణ్యంలో పదిమైళ్ళ మేర ఈ ప్రమాదంలో మరణించిన మిగతా మంద భాగ్యులు శవాలకొరకు వారి సామానుల కొరకు రెండు వందల మంది రిజర్వ్ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు

ప్రమాద స్థలానికి ఇరువైపులా ఐదుమైళ్ళ మేరవరకు అన్వేషణ విస్తరించటంతో 7 వందల అడుగుల ఎత్తు ఈ పర్వతం చుట్టూ క్రూరమృగాలతో విషసర్పాలతో నిండిఉన్నకీ కారణం యావత్తు గాలింపు జరుగుతుంది.

ఇంతటి ఘోర ప్రమాదం జరగటానికి గల కారణాలను పరిస్థితులను గురించి కుపీకా యటానికి ఆధారాలు ఏమైనా దొరుకుతవేమోనని తగినంత మంది మేధావులు కూడా ఈ ప్రమాదం

పంచాంగం

మంగళవారం

10-7-1962

శ్రీ శుభకృత సంవత్సర ఆషాఢ శుద్ధ అష్టమి సాయంత్రం 6-18 వరకు, చిత్త పూర్తి వర్జ్యం వగలు 12-50 మొదలు 2-33 వరకు అష్టమితిథి.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు తేజి ప్రతినూలు నిలకడ నూనె దినుసులు తేజి మిర్చి, మసాల సరకులు ధరలు పెరుగును. కందులు తేజి.

రైతులకు :- వ్యవసాయపనులకు అనుకూలము కాదు.

మంచిచెడులు :- మామూలు వృత్తి వ్యాపారాలకు అనుకూలము ప్రయాణాలకు, యజమానులతో వ్యవహరించుకొనుటకు కోర్టు వ్యవహారాలకు. అగ్రిమెంట్లకు. డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాలకు పోటీ ఆటలకు స్పెక్యులేషన్‌కు మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు : 9-0-4

ఆంధ్రభూమి

మంగళవారం జూలై 10, 1962

శ్రీ లాల్ బహదూర్ గారి కేరళ దర్బారు

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రభుత్వానికే కాక కాంగ్రెస్ పార్టీకి కూడా "హోమ్ శాఖ" అధిపతి. కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఎక్కడ కీచులాటలు, ముఠాతగాయిదాలు, మడత పేచీలు వచ్చినా, పరిష్కరించ వలసిన బాధ్యత ఆయనదే. అస్సామ్‌లో తగాయిదాలు వస్తే ఆయనే ప్రత్యక్షం; బీహార్ ముఖ్యమంత్రిగా ఎవరుండాలి. ఉత్తర ప్రదేశ్ కలహాన్ని ఎలా సర్దుబాటు చెయ్యాలి—అంటే అంతిమ నిర్ణయం శ్రీ శాస్త్రిగారిదే. ఆయనే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు. ఆయనె అధిష్ఠానవర్గం. నెహ్రూ అంతర్యం శ్రీమతి ఇందిరా గాంధీకీ. శ్రీ శాస్త్రికీ మాత్రమే తెలుసునని ప్రతీతి. అంచేత ఉభయులూ కూడబలుక్కుని నిర్ణయాలు చేస్తూంటారు.

స్వాతంత్ర్యానికి పూర్వం, తరువాత కొంతకాలం వరకూ, కాంగ్రెస్ ప్రెసిడెంటు, పార్లమెంటరీ బోర్డు—వారి అదుపాజ్ఞలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలుండేవి. ఇప్పుడా పద్ధతి మారిపోయింది అంతా నెహ్రూగారి యిచ్ఛ; ఆయన లీల; ఆయన అభిమతానికి ఏజెంటు శ్రీ లాల్‌బహదూర్. అందుకే కేరళ మంత్రివర్గంలో తగాయిదాలు లేస్తే కేరళ కాంగ్రెస్ కమిటీలో మనలం పుడితే హుటాహుటిన బయలుదేరి వెళ్లింది ఆయనగాని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యగారు కాదు. నిజానికి ఆ బాధ్యత కాంగ్రెస్ ప్రెసిడెంటుది: దర్యాప్తు చేసి నిర్ణయం తీసుకోవలసిందీ ఏమి చెయ్యాలో కేరళ కాంగ్రెస్ మంత్రులనుఆదేశించ వలసిందీ కాంగ్రెస్ అధ్యక్షుడు. 1959లో కేరళ పరిస్థితిపై నిర్ణయం తీసుకున్నది అప్పటి ప్రెసిడెంటు శ్రీమతి ఇందిరా గాంధీ ఇప్పుడు సంజీవయ్యగారు ఆ చుట్టుపక్కల లేరు.

కాంగ్రెస్ వారీలో ప్రజాస్వామ్య సంప్రదాయాలు ఆస్థికి వచ్చాయి ఆర్గనైజేషను అధినేత కేవలం ఉత్సవ విగ్రహం నిజమైన అధికారం లాల్‌బహదూర్‌గారి చేతులలో ఉంది. అగ్రనాయకులే ఆ విధంగా ఆర్గనైజేషను తోసి రాజంటూంటే రాష్ట్రాలలో కాంగ్రెస్ కమిటీలకు మంత్రివర్గంపై ఏ మాత్రం పలుకుబడి ఉంటుంది?

ఢిల్లీనుండి కేరళ వెళ్లిన శ్రీ లాల్‌బహదూర్ దర్బార్ జరిపి మంత్రులనూ సామంత నాయకులనూ రప్పించి, మంతనాలు జరిపారు బాగానే ఉంది. పర్యవసాన మేమిటి? కొంతవరకైనా ఐకమత్యాన్ని సాధించగలిగారా? అంటే సందేహాస్పదమే. కేరళ రాజకీయాలు రాజకీయవాదుల చేతులనుండి కులతత్వవాదుల చేతుల్లోకి మారి పోయాయి. 1959లో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టడం కోసం చెరదీసిన కులమతతత్వవాదులిప్పుడు విజృంభించారు. క్యాథలిక్కులు, నాయర్ సొసైటీ, ముస్లిమ్‌లీగ్ — ఆ మూర్తిత్రయం కేరళ రాజకీయాలను నడిపిస్తున్నది - అని చాలవన్నట్లు తాను పిళ్లేగారి పి యస్ పి పార్టీతో కాంగ్రెస్ మంత్రివర్యులు సహకరించలేక పోతున్నారు. శ్రీ తాను పిళ్లేగారు యితరుల సలహాలను భరించలేని నిరంకుశుడు. నామమాత్రానికి ఆయన పి ఎస్ పి. సభ్యుడుగాని, నిజానికి సర్వస్వతంత్రుడు. ఒక పట్టాన ఎవరికీ లొంగే రకంగాడు ఆయనకాక-నాయర్ సొసైటీ అధిపతి శ్రీ మన్నాత్ పద్మనాభన్ గారున్నారు ఆయనొక వ్యక్తికాదు: ఒక సంస్థ. ఆయన యింకొక నిరంకుశుడు.

మిశ్రమ మంత్రివర్గాన్ని రద్దుచేసి, ఫక్తు కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని కేరళ కాంగ్రెస్ నాయకుల తహతహ. అందుకు కావలసిన శక్తిగాని, మెజారిటీగాని, వాళ్ళకిలేదు. పి ఎస్ పి నిజూరవిడిచినా, మంత్రివర్గాన్ని పడగొట్టడం కోసం వాళ్లు కమ్యూనిస్టులతో చేరరని కాంగ్రెస్‌వారి ధీమా. కాని కేరళలోని మళయాళ మంత్రాలను పైవారు సరిగా అర్థం చేసుకోలేరు. అక్కడి రాజకీయ ప్రణాళికకు ఎటువంటి పరిష్కారంచూపినా చివరకది పనిచెయ్యదు. విఫలమై కొత్త సమస్యలుత్పన్న మవుతాయి రేపు కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడినా, మూడు నెలలు తిరగకమునుపే మళ్లీ రగడలు ప్రారంభం కావడం తథ్యం.

కేరళ ప్రత్యేక పరిస్థితి అటువంటిది. దూరదృష్టిలేని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కేంద్ర నాయకత్వం- స్వప్రయోజనాల కోసం కేరళలో కొన్ని కందిరీగ తుట్టలను రేపింది. "నీవు నెర్పినవిద్యయే నీరజాక్ష"- అన్నట్లు అవిప్పుడు విజృంభించాయి కుల మతతత్వాలు ఉండకూడదనీ, ఐకమత్యాన్ని అలవరచుకోవాలనీ, శ్రీ లాల్ బహదూర్ యిప్పుడు శ్రీరంగనీతులు వల్లించి లాభంలేదు. కొన్ని క్షుద్ర శక్తులను ఆరాధించి ఆవాహన చేయడం సులభం; అవి విజృంభించాక వాటిని అదుపులో పెట్టడం దాదాపు అసంభవం అనీతితో రాజీపడితే ఫలితాలు యిలాగే ఉంటాయి

మిశ్రమ మంత్రివర్గాన్ని రద్దుచేసి, కేవలం తామొక్కరే పటం కటుకుందామని కేరళ కాంగ్రెస్ నాయకులు ఉవ్విళూరుతున్నారు. కాని కేరళలో కాంగ్రెస్ పార్టీ అంటూలేదు కొన్ని కులతత్వాల సమాఖ్య మాత్రమే ఉంది. వాళ్ళను పోషించిన్నట్లిస్తున్నది అధికార వ్యామోహం అన్ని త్రిలోకాల చిట్టడవిలో శ్రీలాల్‌బహదూర్ సరియైన దారికనుక్కొని, ముందుకుసాగడం దుష్కరం. అందువల్ల ఆయన మధ్యవర్తిత్వం ఏ పరిష్కారాన్ని కనిపెట్టినా అది మూలవేళ్ళలోకి వెళ్లగలిగే చికిత్స కానేరదు; తాత్కాలికమైన

వినాయకుడి వీణ

శ్రీ కామరాజ్ నాడార్ షష్టిపూర్తికి సన్మానాలు చురుకుగా జరుగుతున్నా యంటే కాలం ఎంత త్వరగా పరిగెడుతున్నదా అనిపిస్తుంది. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ భారీయెత్తున సన్మానాలు చెస్తున్నట్లుంది. అవును మరి. తమిళనాడు రాజకీయాల్లో పడుగు పేకల వలె అల్లుకుపోయిన కామరాజ్ వ్యక్తిత్వం అటువంటిది. ఆయన షష్టిపూర్తి చేసుకోవాలనుకుంటే కొందరు నాయకుల వలె తెరవెనకనుండి తానే పూనుకోనక్కరలేదు. తన జన్మదినోత్సవాన్ని జరిపించవలసిందని హంగుదార్లను బాటు మాటుగా శాసించి ప్రోత్సహించి ప్రాధేయపడనక్కరలేదు. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అంటేనే కామరాజ్ నాడార్, కామరాజ్ అంటేనే తమిళనాడు కాంగ్రెస్ కమిటీ.

* * *

కామరాజ్‌ను ప్రజా మనిషి అనడంలో అతిశయోక్తి లేదు. చదువు సంధ్యలు లేని మామూలు కాంగ్రెస్ వాలంటీరుగా జీవితాన్ని ప్రారంభించిన కామరాజ్ కాలక్రమాన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయాడంటే రాజాజీ వంటి నాయకులను వెనక్కి తొక్కి తన పలుకుబడిని స్థాపించుకో గల్గాడంటే ఆ విజయాన్ని పరిస్థితుల ప్రాబల్యానికి, లేదా కులతత్వానికి లేదా బ్రాహ్మణేతర ఉద్యమానికి పూర్తిగా జమకట్టి లాభం లేదు. అలా చేయడం ఆత్మవంచనే అవుతుంది. నాడార్ లో కొన్ని విశిష్టమైన సద్గుణాలున్నవి. వాటి ఆలంబనతోనే ఆయన ఉన్నత శిఖరాలను అందుకో గల్గాడు.

* * *

1955 లో తాను ముఖ్యమంత్రి అవగానే ప్రమాణ స్వీకారానికి రాజభవనానికి వెళ్ళడానికి ముందు ఆయన చేసిన మొట్ట మొదటి పని- నేరుగా స్వర్గీయ సత్యమూర్తిగారి యింటికి వెళ్ళి సత్యమూర్తి సతీమణికి ప్రణమిల్లడం. ఆమెఆశీర్వచనాన్ని పొందడం తరువాతనే ఆయన రాజభవనానికి వెళ్ళి ప్రమాణ స్వీకారాన్ని చేశారు. నిచ్చెన మెట్లన్నీ ఎక్కిన తరవాత నిచ్చెనను తన్ని వేయడం నాడార్ తత్వంలో లేదు. రాజకీయంగా నాడార్‌ను వృద్ధిలోకి తెచ్చిన ప్రోత్సహించిన స్వర్గీయ సత్యమూర్తి, అవిషయాన్ని నాడార్ ఎన్నడూ మరిచిపోవడానికి ప్రయత్నించలేదు. అంతేకాదు: తన సహచరులనూ, అనుచరులనూ నాడార్ విస్మరించలేదు. సరిగదా తనను నమ్ముకున్న వారందరినీ ఉన్నతిలోకి తీసుకువస్తేగాని ఆయనకు సంతృప్తి లేదు కైలులో తన "రూమ్ మేట్సు"న అనంతరం దగ్గరకు తీసుకుని తనతో పాటే పైకి తీసుకు వచ్చారు. ప్రతిభ ఉన్న యువకులను ప్రోత్సహించి అవకాశాలిచ్చారు. వాళ్ళలో కొందరిప్పుడు జిల్లా కలెక్టర్లు! అలాంటి వసులను ఆశ్రితపక్ష పాతమని అవినీతియని కొట్టి పారేయవచ్చును. నిశితమైన నైతిక దృష్టితో చూస్తే అంతేనేమో. అయితే అవసరార్థులు మనుషుల్ని వాడుకుని తమ అక్కర తీరాక వాళ్లను తీర్ణవస్త్రాలవలె పారేయడం అంతకన్న అవినీతి కరమేమో?

* * *

అవివాహితుడైన కామరాజ్ నాడార్ లో మరికొన్ని శ్లాఘనీయమైన సద్గుణాలున్నాయి. ఆడంబరం గర్వం, అనవసరమైన డాబు లేవు చిరకాలం నుండి తెలిసిన బీదస్నేహితుడి యింట్లో పెళ్ళి జరిగినా - కుండుగుడ్డ బుజాన వేసుకునివెళ్లి హాజరవుతాడు. అందర్నీ హాయిగా పలకరించి, వాళ్ళతోపాటు బావమీద కూర్చుని సాంబారూ అన్నమూ సుఖంగా తింటాడు. అలాంటి స్నిగ్ధభావం, వినమ్రత - ఆంధ్ర మంత్రి వర్గ లో ఎందరికున్నాయి? హైదరాబాదులో ఒకానొక బహిరంగ సభలో

(మిగతా 6 వ కాలంలో)

వ్యాఖ్యలు / విమర్శలు

జయప్రకాశ్ రాజకీయాలు

శ్రీ జయప్రకాశ్ భారత దేశంలో సోషలిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా బలమైన ప్రతిపక్షాన్ని నిర్మించి అవసర సమయంలో దేశానికి మార్గదర్శకత్వం వహించగలరని ఆశించిన వారికి అశాభంగమే కలిగింది. ఆయన నాయకత్వానికి ఎదురు చూచిన వారందరు అయోమయంలో పడ్డారు. డాక్టర్ లోహియా తో విభేదాలు వచ్చిన తర్వాత ఆయన తన సమయం యావత్తునూ వినోబా ప్రారంభించిన భూదాన ఉద్యమానికే వినియోగిస్తూ క్రమంగా సోషలిస్టు నాయకుడుగా కాక సర్వోదయకుడుగా తయారైనారు. అయినా ఈ నాటికీ ఆయన ప్రభుత్వ గ్రాంట్ల మీద ఆధారపడుతూ కాంగ్రెసుకు పురోహిత వర్గంగా మాత్రం ఉంటూ కాలక్షేపం చేయదలచుకొన్న సర్వోదయ వాదులలో ఇముడ లేకపోతున్నారు. సర్వోదయ వాదులు ప్రారంభిస్తున్న ఏ కార్యక్రమాన్నీ చివరిదాకా కొనసాగించకుండా మధ్యలోనే వదలివేసి క్రొత్త క్రొత్త శుష్క నినాదాలను లేవదీస్తుండడాన్ని ఆయన సమర్థించలేకపోతున్నారు.

వీటికి మాటికీ వినోబాపైనో, మరొకరి పైనో నాయకత్వం కోసం చూడకుండా మూల సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని తమంతట తామే సమస్యల్ని పరిష్కరించుకోవాలని ఆయన సర్వోదయ కార్యకర్తలకు సలహా యిస్తున్నారు. తన మట్టుకు తాను కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ఏ రాజకీయ పార్టీని నిర్మాణం చేయలేదేమోనని, తానిప్పుడు చేస్తున్న పనేతన ముందు కార్యక్రమం కూడా నని ఆయన అంటున్నారు.

ఇంతకూ జయప్రకాశ్ చేస్తున్న పని ఏమిటి? కాంగ్రెస్ సంస్థను రద్దుచేసి అది లోక సేవక సంఘంగా తయారు కావాలని, నెహ్రూ ప్రధాన మంత్రి పదవిని వదలుకోవాలని అడపాదడపా ప్రకటనలుచెస్తూవుండటం ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న పంచాయతీ రాజ్య పరిషత్తు అధ్యక్షులుగా ఉంటూ పంచాయతీ రాజ్య నిర్వహణను గురించి ప్రభుత్వానికి సలహాలు యిస్తూండటం. పాకిస్తాన్, చైనాతో భారత సంబంధాల గురించి ప్రకటనలు చేస్తూడటం తన కిష్టమైన అభ్యర్థిని ఎన్నికల్లో బాహాటంగా జలపరచటం అయితే ఇవన్నీ పార్టీ రాజకీయాలు కావంటారు జయప్రకాశ్. పార్టీ రాజకీయాలు పార్లమెంటరీప్రజాస్వామ్యం పనికిరాదనే అనుకొందాం మరి జయప్రకాశ్ కోరుతున్నది వ్యక్తి రాజకీయాల ప్రాబల్యాన్నా?

ఊరక వినోబాలాగే జాగూ అహింసాయుత విప్లవ సాధనకుజనశక్తి నిర్మాణం కావాలని మంత్రోచ్చారణ చెస్తున్నంతమాత్రాన జనశక్తి నిర్మాణం అవుతుందా?

ఇప్పుడుసర్వసేవా సంఘాన్నికూడా రద్దు చేయాలని అంటిస్తున్నారు.

పార్టీలను సంఘాలను రద్దు చేసి సైనిక నియంతృత్వానికి దారి చేస్తారా? సైనిక శక్తికి ప్రత్యామ్నాయమైన జనశక్తి నిర్మాణం పార్లమెంటరీ పద్ధతులద్వారా గాక మరెలా సాధ్యమవుతుంది. జయప్రకాశ్.

దేనిని పరిష్కరిస్తారా?

రోడ్డు రవాణా సంస్థపై చేయబడుతున్న ఆరోపణలన్నీ అతిశయోక్తులు గాను అస్పష్టంగాను ఉన్నాయని నిర్దిష్టంగా లేవని రవాణా మంత్రి శ్రీ వి విగుడుమూర్తి ఇటీవల శాసన సభలో చేసిన ప్రకటన ఎవరికీ ఆశ్చర్యాన్ని కలిగించవలసిన వని లేదు ప్రభుత్వ సభ్యుల మంచి అంతకన్న ప్రజలు ఆశించేది లేదు. అయితే మంత్రిగారి ప్రకటన 'ఆయనఉద్దేశ్యం అవునో కాదో గానీ' ప్రజలకు అవసరంగా అశమ రేకెత్తిస్తుంది - నిర్దిష్టమైన ఫిర్యాదులేమైనా చెస్తే తీరుస్తారేమోనని.

అయితే పరే జిల్లాల విషయం ప్రస్తుతానికి అలా ఉంచుదాం. సామ్రాజ్య రాజధాని నగరంలో ఆఫీసులకు రాకపోకల సమయాలలో ఏ స్టేజ్ వద్ద కూడా బస్సులు ఆగకపోవడం ఇటీవల ఒక ఆచారమైపోయింది. దిగే ప్రయాణీకులున్నా కండక్టర్లు స్టేజిదగ్గర బస్సు ఆపక కొంచెం ముందో వెనకో ఆపి వెళ్లి పోతుంటారు. ఇలా చేస్తున్నది ఏ ఒకరిద్దరో కాదు. నూటికి 99 మంది

ఇటువంటి చర్యను క్రమ శిక్షణకు విరుద్ధంగా భావిస్తామని ప్రభుత్వం ఆర్.టి.సి. ఉద్యోగులకు హెచ్చరిక చేస్తుందా? ఆదనపు బస్సులు వేయకపోయినా సరే కనీసం నడుస్తున్న బస్సులలోనైనా వీలైనంత ఎక్కువ మందిని ఎక్కించుకొనేటట్లు ప్రోత్సాహం కలిగించకుండా, తగు చర్యలు చేస్తారా?

పచ్చిఆకు ఒరుపుగా సీమ జీలుగ

తెలంగాణాకు చెందిన నిజామాబాదు జిల్లాలో జీలుగ—మంచి విలువైన పశ్చి యాకు ఎరువు పైరుగా పెంచబడుచున్నది.

ఇంతవరకి ప్రాంతంలో వరి పండించే రైతులు జనము పిల్లి పెసర రేశపాళి జీలుగ— మొదలగు వాటినే పచ్చిఎరువు పైరుగా పండించే అలవాటు గలదు. కాని ఏనాటి కాలంలో పండించే ప్రతి వరి పైరు జనవరి నుండి ఎప్రిల్ మే వరకు పొలములో నుండును గాన అంతకు ముందుగా చలికాలములో [నవంబర్ — జనవరి] యీ పచ్చియాకు పైరులను పెంచుటకు వీలుపడదు.

గుంటూరు సుంకుగల వ్యవసాయ పరిశోధనా కేంద్రమునందు రెండు సంవత్సరముల పాటు సీమజీలుగ పెంచి చూచిన పెస్టిసైడులలో వరి పైరు కోత అయుటకు ముందు ఈ సీమ జీలుగ విత్తులను జల్లగా ఎకరానికి 17000 పౌనులు తొప్పున పచ్చియాకు లభించినది

కాబట్టి నిజామాబాదు జిల్లా రైతులు 'అలి' పచ్చి పైరును గాను, ముందుగా 'అలి' వరి కోసిన తోటలందెల్ల 'సీమ జీలుగ' పెంచుట మంచిది.

[యస్. ఎ. యు.]

వ్యవసాయ విజ్ఞానం

ముంపుడు నేలలకు క్రొత్త వరిరకం

ఉత్తర ప్రదేశమందు గోగ్రామాట్ జిల్లాలో ముంపుడు నేలల వ్యవసాయ పరిశోధనా స్థానమందు "చకియా 59" అను ఒక క్రొత్త వరిరకం సృష్టించబడింది వరదవచ్చి దాదాపు 22 అడుగుల లోతున మూడు నెలసేపున్నప్పటికి, ఈ రకం కోలుకోవడం గమనింపతగినదట! అంతే కాదు దాదాపు ఏడునుండి పదిరోజుల పాటు ఈ రకపు వరిపైరు నీటిలో పూర్తిగా మునిగిపోయి నప్పటికి. పైరు దానంతట తట్టుకొని ప్రతికి బయట పడుతుందట!

"చకియా 59" రకం, ముందుగా నాటినా అలస్యంగా నాటినా ఒకే సమయంలో కోతకు వస్తుంది. ఇది నాటుగడుగుల ఎత్తు పెరుగుతుంది. ధాన్యం ముతకగా వుంటుంది సన్నమూ గాదు మధ్యరకంగా వుంటుంది ఈ ధాన్యం తెల్లగా వుంటుంది. అధిక పొలంలో పైరు రకి కాలపు పైరును బైరాగి చిట్టా మాత్రమే అవుతుంది ఐతే ఒకటి కాంగ్రెస్ అగ్ర నాయకత్వానికీ కూడా కావలసినది మానికలు వేసుకుంటూ పోవడమే గాని, రుగ్మతను శాస్త్రీయంగా ఎదుర్కొనే చికిత్సా యత్నం కాదు

విత్తుట కనువుగా యీ రకపు వరి కొంచెం ముందుగానే కోతకు వస్తుంది.

సాధారణంగా. యీ ముంపుడు వరి రకం విత్తనాలు 25 నుండి 30 మనుగులు (12 1/2 నుండి 15 బస్తాలు) ధాన్యం దగుబడి హెక్టారుకి ముంపుడు భూములు గలవారు యీరకమును కూడా కొద్ది మేర పండించి పరిశీలించవలసును

* * *

రాత్రులలో పచ్చిమిరపకాయలను తొలిచే పురుగులు

ఒక విధమైన పురుగులు వగటి పూట నేలలో దాగియుండి రాత్రి పూట దొంగలవలెబయలుదేరి, చక్కగా కోవళంగా పెరుగుతూన్న పచ్చిమిరప కాయలకు కన్నాలు పొడుస్తాయి. ఆ విధంగా ఆ కాయలు ఉపయోగపడకుండా పోవుటయు తద్వారా మిర్చి పండించే రైతులకు కలతో నష్టములు గుటయు జరుగుతోంది

"ఎండ్రిను, పారాథియాను ఆల్పిన్ లాంటి మందులతో దేనిని పిచికారీ చేసినప్పటికీ, యీ పురుగులను నాశనంచేసి మిర్చి పైరును రక్షించుకోటానికి వీలు పడుతుంది

ఎండ్రిన్ 20 ఇసి) అను మందును నాలుగుగాలన్ల నీటికి ఒక ఔన్సు చొప్పున కలిపి మిర్చి పైరుమీద పిచికారీ చేయవలె. అయితే యీ మందును సకాలంలో పిచికారీ చేసినప్పుడే మంచి ఫలితం కనిపిస్తుంది అంతేగాక యీ మందును జాగ్రత్తగా పిచికారీ చేయాలి మిర్చి కాయలు నిలకమూరే సమయంలో, ఈ మందును అతిగా పిచికారీ చేయరాదు. అలాచేస్తే మిర్చి పండ్ల ఎర్రనంగు నిలబడక, వెలాలెలా పోతాయి.

* * *

పచ్చిఆకు ఎరువుగా సీమ జీలుగ

తెలంగాణాకు చెందిన నిజామాబాదు జిల్లాలో జీలుగ—మంచి విలువైన పశ్చి యాకు ఎరువు పైరుగా పెంచబడుచున్నది.

ఇంతవరకి ప్రాంతమందు వరి పండించే రైతులు జనము పిల్లి పెసర రేశపాళి జీలుగ— మొదలగు వాటినే పచ్చిఎరువు పైరుగా పండించే అలవాటు గలదు. కాని ఏనాటి కాలంలో పండించే ప్రతి వరి పైరు జనవరి నుండి ఎప్రిల్ మే వరకు పొలములో నుండును గాన అంతకు ముందుగా చలికాలములో [నవంబర్ — జనవరి] యీ పచ్చియాకు పైరులను పెంచుటకు వీలుపడదు.

గుంటూరు సుంకుగల వ్యవసాయ పరిశోధనా కేంద్రమునందు రెండు సంవత్సరముల పాటు సీమజీలుగ పెంచి చూచిన పెస్టిసైడులలో వరి పైరు కోత అయుటకు ముందు ఈ సీమ జీలుగ విత్తులను జల్లగా ఎకరానికి 17000 పౌనులు తొప్పున పచ్చియాకు లభించినది

కాబట్టి నిజామాబాదు జిల్లా రైతులు 'అలి' పచ్చి పైరును గాను, ముందుగా 'అలి' వరి కోసిన తోటలందెల్ల 'సీమ జీలుగ' పెంచుట మంచిది.

[యస్. ఎ. యు.]

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

రాష్ట్రంలో సాంకేతిక-ఆర్థికసర్వే, చక్కెర ఫ్యాక్టరీల విస్తరణ, దొంగతనాల తగ్గుదల

హైదరాబాదు. జూన్ 9

జాతీయ ఆర్థిక పరిశోధనా మండలి రాష్ట్రంలో సాంకేతిక ఆర్థిక పరిశీలనను యిదివరకే పూర్తి చేసిందని నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి తెలియజేశారు

శ్రీ రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం యిస్తూ యీపరిశీలననిర్వహించడానికై జాతీయ మండలికి రాష్ట్రప్రభుత్వం రెండున్నర లక్షల ఆర్థిక సహాయం చేసినట్టు చెప్పారు పరిశ్రమలు వ్యవసాయం పశుపోషణ మత్స్యపరిశ్రమ అడవులు ఖనిజసంపద. విద్యుచ్ఛక్తి రవాణా రంగాలలో కూడా సర్వే జరిగింది.

మండలి 700 పేజీలుకల సుదీర్ఘమైన నివేదికను సమర్పించింది.

చక్కెర ఫ్యాక్టరీలకు లైసెన్సులు

ఒక చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు రెండు ఫ్యాక్టరీలను విస్తృతపరచడానికి 1961-62వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం లైసెన్సు యిచ్చిందని శ్రీ విశ్వేశ్వర రావుకు ముఖ్యమంత్రి తెలియచేశారు. జానకంపేటలో నిజామాబాదు సహకార చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు లైసెన్సు లభించింది. తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట లో డక్కన్ చక్కెర ఫ్యాక్టరీ అదేజిల్లాలోపిఠాపురంలోని కిర్లంపూడి చక్కెర ఫ్యాక్టరీ విస్తరణకు అనుమతి యిచ్చారు. దక్కన్ చక్కెర ఫ్యాక్టరీ విస్తృతపరచిన విభాగంలో అప్పుడే ఉత్పత్తి ప్రారంభమైందని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

పోలీసు శిక్షణా కేంద్రాలు

రాష్ట్రంలో ఒక పోలీసు ట్రైనింగ్ కాలేజి మూడు పోలీసు రెజిమెంట్ మ్యాక్సు వున్నాయని ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాల నాయుడికి తెలియచేశారు.

అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆక మర్థింతి యిచ్చిన సమాధానంలో పేర్కొన్నట్టు వరంగల్లూ కాకుళ్యపట్టణంలో ప్రైవేట్ స్టేషన్ స్థాపించాలన్నదే ప్రభుత్వ ఆశయమని శ్రీ గురుస్వామి రెడ్డి అడిగిన ప్రశ్నకునమాధానంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు

1960-61 సంవత్సరంలో రాష్ట్రంలో 115 దొంగతనాలు జరిగినట్టు మరొక ప్రశ్నకు సమాధానం యిచ్చారు. 1961 62వ సంవత్సరంలో దొంగతనాల సంఖ్య 105కు తగ్గింది

తుపాకి లైసెన్సులు

ఆత్మరక్షణ కొరకు చిత్తూరుజిల్లాలో 1961వ సంవత్సరంలో నిరాకరించి పాకిట్ల లైసెన్సులు యిచ్చినట్టు శ్రీ వజ్రవేలు రెడ్డి ముఖ్య మంత్రి తెలియ చేశారు సంవత్సరాంతంలో 47 లైసెన్సులను పొడిగించారు.

నెల్లూరులో సహకార పద్ధతిపై స్పిన్నింగ్ మిల్లు స్థాపించాలని ప్రభుత్వం తలపెడుతున్నదా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి "లేదు" అని జవాబు చెప్పారు.

రెండవ సైనిక పాఠశాల

రాష్ట్రంలో రెండవ సైనిక పాఠశాల నెలకొల్పే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని విద్యాశాఖామంత్రి శ్రీ పి. విజి. రాజు శ్రీ మునుస్వామికి యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుమతించిన పక్షంలో యీ ప్రతిపాదనపై మూడవ ప్రణాళికా కాలంలో తర్వాతి పరిశీలన జరుగుతుంది.

1961-62 సంవత్సరంలో 48 మంది అభ్యర్థులు కొబ్బరి పీచు పరిశ్రమలో శిక్షణ పొందినట్లు శ్రీ రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా లఘుపరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు. తూర్పు గోదావరిజిల్లా అమలాపురంలోను, శ్రీకాకుళం జిల్లా జాలరుపాలెంలోను రెండు పీచు పరిశ్రమ కేంద్రాలు మంజూరై అమలు పరచారు కూడా. [ఎ.ఎస్.ఎస్.]

దక్షిణ జపాన్‌లో కుంభవృష్టి

వరదలలో 46 మంది మృతి

టోక్యో, జూలై 9

దక్షిణజపాన్‌లోకుంభవృష్టిమూలంగా పర్వత వరదలు భూమి పెళ్ళలు విరిగిపడిన సంఘటనలలో 46 మంది మరణించారని. 19 మంది జాడ తెలియడం లేదని, 57 మంది గాయపడ్డారని పోలీసులు నేడు ప్రకటించారు [ఎ.పి.]

డొమినికన్ రిపబ్లిక్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

హవానారేడియో రెచ్చగొడుతున్నదని ఆరోపణ

సాంటో డొమింగో, జూలై 9

అమెరికా వ్యతిరేక ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలను హవానారేడియో రెచ్చగొడుతున్నదని దాని డొమికన్ పాలక మండలి నిన్న ఆరోపించింది. [ఎ పి]

బస్సు ప్రమాదంలో ఇద్దరి బాలుర మరణం

బరియాపూర్ వద్ద సంఘటన

పాట్నా జూలై 9

కటియార్ పూర్ జిల్లాలో బలియాపూర్ గ్రామం వద్ద బస్సులోనివెళ్లి వారి కాదుధీకొన్న పలితంగా పెళ్ళివారి బృందంలో ఇద్దరుపిల్లలు అప్పటికప్పుడే మరణించారు. కారు డ్రయివరు గాయపడ్డాడు. వధూవరులతో సహా గాయపడినవారికి చికిత్స చేశారు [పి.టి.ఐ.]

అస్సాం వరదలలో 60 వేల ఎకరాల పంట నష్టం

గౌహతి జూలై 9

అస్సాంలో కురిసిన విపరీతమైన వరదల ముప్పు ఒక గోర్ పూరా సబ్ డివిజన్‌లో చెనుకునారు లక్షమంది ప్రజలకు నష్టం కలిగించినది అరవై వేల ఎకరాలలో పంటలు నాశనమైనాయని అధికారి అంచనా ప్రకారం తెలుస్తున్నది. ఇది కాకుండా వ్యవసాయ యోగ్యమైన లక్ష ఎకరాల భూమి వరద నీటిలో మునిగి పోయింది. [పి టి ఐ]

నల్లగొండ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి రు. 20 వేలు మంజూరు

నల్లగొండ జూలై 9

ఎప్పుడు గ్రంథాలయాల నిర్వహణకూ పుస్తకాల కొనుగోలుకు 1962-63 వ సంవత్సరానికి నల్లగొండ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి వ. 19 888 లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో పుస్తకాలు కొనుగోలుకు 29 వ తేదీనాడు కరీంనగర్‌లో జరుగుతుంది.

ఓనమాలు

ముత్యాలంపాడు మునిసిపల్ రీడింగ్‌రూమ్

అయ్యా!

మైసూ మునిసిపల్ రీడింగ్ రూముకు నెలకు తప్పనిసరిగా అద్దె కేరుతేరుకు జీతము ఒక్కరోజు ఆలస్యం కాకుండా ముట్టుచున్నది. ఈ లైబ్రరీకి ప్రతిరోజు దినపత్రికలు వారపత్రికలు. నెలసరి పత్రికలు ఇంకా ఎన్నో రకాల పత్రికలకు డబ్బు కట్టుచున్నారు. ఎందుకు కటుతున్నటుఎందుకు ఆపెవర్లు అప్పిస్తున్నటు? మాకు అర్థమవటము లేదు. రీడింగు రూమును వారానికి ఒక సారికూడా తెరవరు తెరిస్తే ఒక గంట కంటె ఎక్కువ ఉంచరు. ఎందుకు పరిగా రీడింగ్ రూమును తెరవటంలేదని ఎవరైనా అడిగితే ఆ విషయం మాకు తెలుసు మీకు అనవసరం. మీకు సమాధానము చెప్పనక్కరలేదు అని అంటారు.

ఇట్లు

టి ఎమ్ రాజు

ముత్యాలంపాడు విజయవాడ 3

ఇండియాకు సహాయం తగ్గించ రాదని డీన్ రస్క్ అభిప్రాయం

వాషింగ్‌టన్, జూలై 9

భారత పంచవర్ష ప్రణాళికకు అమెరికా ఇవ్వ జూపిన సహాయం పూర్తిగా ఇవ్వాలని విదేశాంగ కార్యదర్శి డీన్‌రస్క్ అభిప్రాయ పడ్డారు.

నేడు అమెరికన్ ప్రతినిధుల సభలో విదేశ సహాయంబిల్లుపై చర్చప్రారంభం కాకున్న సందర్భంగా నిన్న టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రస్క్ వియత్నాంలోకి లావోస్ నుంచి కమ్యూనిస్టు సేనలు ప్రవేశించినట్లయితే పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించ గలదని హెచ్చరించారు.

విదేశ సహాయం బిల్లు ఇండియాకు అమెరికా ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 81.5 కోట్ల డాలర్ల నుంచి 70.7 కోట్లకు తగించాలని విధిస్తున్నది.

భారతదేశం ప్రపంచంలో పెద్దదైన రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామిక రాజ్యమని, అనేక జబ్బుదలను ఎదుర్కొంటూ తన స్వాతంత్ర్యాన్ని నిలుపుకొంటున్నదని రస్క్ అభిప్రాయ పడ్డారు.

సోవియట్ యుద్ధ విమానాలను కొనడానికి ఇండియా యత్నించడం వల్ల అమెరికాకు కొంత బాధకలగడం నిజమేనని అయినప్పటికి అదేశానికి సహాయం చెయడంలో అమెరికాకు చాలా ప్రయోజన మున్నదని రస్క్ అన్నారు. ఎ. పి.

అమెరికా విద్యార్థుల సుహృద్భావ పర్యటన

బొంబాయి, జూలై 9

గత కొంది వెలుగా భారతదేశం ఇండియా గురించి తరిచిన విషయాలను కళ్లారా చూచి అనుభవించాలని ఉవ్విళ్లూరుతున్న 14మంది అమెరికన్ విద్యార్థులు 4వ తేదీన సూపర్ టెక్ టి.డబ్ల్యు.ఎ. విమానంలో బొంబాయికి చేరారు. వారు లాస్ ఏంజిలెస్‌లోని కాలిఫోర్నియా యూనివర్సిటీలో వివిధ తరగతులకు చెందినవారు.

ఈ విద్యార్థులు సాంఘిక శాస్త్రం మొదలు రాజకీయశాస్త్రం వరకు వ్యాయామ విద్య మొదలు వైద్యం తరకు వివిధ విషయాలలో అభిరుచి ఉన్నవారు. ఒక విద్యార్థి భూగోళశాస్త్రం చదువుకున్నవాడు. వీరందరూ పూజా చేస్తారు జానుల పంతతివారు; వేర్వేరు కులాలవారు.

విద్యార్థుల్లో ఆరుగురు యువతులు, ఎనమండుగురు యువకులు కాలిఫోర్నియా యూనివర్సిటీ కాలాలకు 1962 ప్రాజెక్టు ఇండియా వర్గంపక్షులు ప్రాజెక్టు ఇండియా కార్యక్రమం ప్రారంభమై ఇది పదహొండవ సంవత్సరం. కాలిఫోర్నియా యూనివర్సిటీ రెలిజియస్ కౌన్సిలర్సువారు ఈ కార్యక్రమ నిర్వాహకులు స్వయంగా భారతీయులను కలుసుకొని వారితో సంభాషించడం ద్వారా ఉభయ దేశాల మధ్య సద్భావాన్ని అభివృద్ధి చేయాలనే తలంపుతో ఆ కౌన్సిలర్సు వారు ఈ విధంగా ఏటా యూనివర్సిటీ విద్యార్థులను పంపుతుంటారు.

విద్యార్థులతో కూడా ఇద్దరు యువ నాయకులు వచ్చారు. ఒకాయన పేరు అడాన్ ఛాటిలేన్ రిహాస్పైడ్‌లోని రెలిజియస్ కౌన్సిలర్సుకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు రెండవవాయన శ్రీ థామస్ కల్లూయో కాలిఫోర్నియా యూనివర్సిటి వ్యాయామశాస్త్ర కళాశాలలో ఆయన గ్రాడ్యుయేట్ ఆయన "1958 ప్రాజెక్టు ఇండియా" వర్గం పక్షుడు.

అమెరికన్ విద్యార్థులు శుక్రవారం సాయంత్రం బొంబాయినుంచి రెండు బృందాలుగా బయలుదేరుతారు. ఒక బృందం ఇండోర్‌కు మరొక బృందం కలకత్తాకు వెడతాయి, మొదటి బృందంలోనివారు జేమ్స్ డాల్ గ్రెగ్స్ డొనాల్డ్ ఎల్. లేన్ స్టీవెన్స్ మిత్, మార్క్ వెల్లిస్ మిస్ మారిన్ జాన్సన్ మిస్ మారిలిన్ మియర్ మిస్ లోండా బెల్. వీరికి శ్రీ ఛాటిలేన్ నాయకుడు వీరు హైదరాబాదు, బెంగుళూరులకు కూడా వెడతారు.

ఈ రెండు బృందాలు కూడా ఆగస్టు 28వ తేదీన ఢిల్లీలో కలుసుకుంటాయి అక్కడినుంచి బొంబాయికి సెప్టెంబరు 8వ తేదీన తిరిగి వచ్చి సెప్టెంబరు 8వ తేదీన అమెరికాకు తిరిగి వెడతాయి.

న్యాసాలెండ్ రాజ్యాంగం సంస్కరణల సమావేశం

నవంబర్‌లో ఏర్పాటు

లండన్ జూలై 9

న్యాసాలెండ్ ఇకముందు జరుగవలసిన రాజ్యాంగ సంస్కరణలను పరిశీలించే సమావేశం నవంబర్‌లో జరుగుతుంది. మధ్యాఫ్రికా వ్యవహారాలను చూస్తున్న బ్రిటిష్ మంత్రి శ్రీ ఆర్. ఎ బట్లర్ న్యాసాలెండ్ గవర్నర్ శ్రీ గ్లాడ్ స్టోన్స్ ప్రధానమంత్రి శ్రీ హేస్టింగ్స్ బాండాలో జరిగిన సమాలోచనలలో పైన వివరించిన నిర్ణయం జరిగినది.

మద్యనిషేధ మంత్రి ఏర్పాటుచేసిన సమావేశ పరిశీలన

హైదరాబాదు జూలై 9

మద్యనిషేధ సమస్యపై గత శుక్రవారంనాడు సెక్రటేరియట్ కమిటీ హాలులో ఎక్సైజు, ప్రోహిబిషన్ శాఖా మంత్రి శ్రీ యం. అర్. అప్పారావు యిచ్చాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రణాళికా శాఖామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి లఘు పరిశ్రమల శాఖా మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గీత పారిశ్రామిక సంఘాధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న, ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ పొదు సుబ్రహ్మణ్యం ప్రభృతులు హాజరైనారు.

ఆంధ్ర ప్రాంతంలో 1948వ సంవత్సరంనుంచి మద్య నిషేధం అమలు జరుగుతున్న పద్ధతిని సమావేశ ప్రారంభంలో శ్రీ అప్పారావు వివరించారు. ఆ తరువాత, తెలంగాణా ప్రాంతానికి మద్య నిషేధం విస్తరణ ఆర్థిక పరిణామాల గురించి ఆయన ప్రస్తావించారు.

చర్చలు పూర్తి కాకుండానే సమావేశం నిరవధికంగా వాయిదావడినది. (ఎ. యస్. యస్.)

కయూమ్‌ఖాన్ కేసు

సముచితరీతిన విచారణ జరుగుతుందని పాక్‌మంత్రి ప్రకటన

కరాచీ, జూలై 9

ఇటీవల లావోస్‌లో అరెస్టయిన అబ్దుల్ కయూమ్‌ఖాన్ కేసును ఆ వ్యవహారాలకుసంబంధించిన వ్యాయస్థానానికి పంపటం జరుగుతుందని పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో న్యాయశాఖా మంత్రి కుర్షిద్ అహమ్మద్ తెలియజేశారు. (పి.టి.ఐ.)

ఏలూరు డి. ఇ. ఓ. కు సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు జూలై 9

ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. యస్. భావోజీ పదవీ విరమణ చేసిన సందర్భంలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం స్థానిక పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో సన్మాన సభ జరిపి సమర్పించింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక దివ్యజ్ఞాన సమాజ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పెదపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మణరావు జిల్లా టీచర్స్ గిల్డ్, స్కౌట్స్ తరపున శ్రీ యడవల్లి సత్యనిధాయ స్వాగత వచనాలు సమర్పించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసినీడు మాట్లాడుతూ శ్రీ భావోజీని ప్రశంసించారు

మేడ్చెల్ చైర్మన్‌గా శ్రీ నారాయణరెడ్డి ఎన్నిక

సికింద్రాబాదు జూలై 9

జూన్ నెల ఆఖరివారంలో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ జీలానీ ఏర్పాటు చేసిన మేడ్చెల్ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ సి హెచ్. నారాయణరెడ్డి చైర్మన్‌గా ఎన్నికైనారు శ్రీ నారాయణరెడ్డి అదివరకే కాంగ్రెస్ శాసనసభ్యుడుగా వ్యవహరిస్తున్నారు. (ఎ. యస్. యస్.)

వచ్చే నెలాఖరుకు మలేసియా సమాఖ్య అవతరణ సంభవం

కౌలాలంపూర్, జూలై 9

మలయా సింగపూర్, బ్రిటిష్ బోర్నియోలతో కూడిన మలేసియా సమాఖ్య అవతరణ జరగవచ్చు.

మలేసియా అవతరణ పథకం నిర్మాత టుంకుఅబ్దుల్ రహమాన్ ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో కూడా జరపనున్న సంప్రదింపులలో అంతరాయం ఏర్పడవచ్చు నవడానికి తగు హేతువేదీ తనకు దొరకలేదని పి.టి.ఐ విలేకరితో అన్నారు. పి.టి.ఐ.

కాంగోలో కటంగా విలీనానికి బెల్జియం అంగీకారం

:(O):

కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచగలమని స్పాక్ అన్నట్టు విశ్వసనీయ వార్త

బ్రస్సెల్స్, జూలై 9

కాంగోలో కటాంగా విలీనీకరణ పై బెల్జియం, కాంగోల మధ్య అంగీకారం కుదిరినట్లు బెల్జియం ప్రభుత్వానికి సన్నిహితులైన అభిజ్ఞవర్గాలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు

కటాంగా వివాదంలో కాంగో ప్రభుత్వాన్ని సమర్థిస్తామని బెల్జియం విదేశాంగ మంత్రి పాల్ హెన్రిస్పాక్ ఇద్దరు కాంగో మంత్రులతో అన్నట్టు ఈ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాంగో విదేశాంగ మంత్రి ఇస్కిన్ బొంబాకో తయారాసా టిటిటాటు ఉభయులూ న్యూయార్క్ నుంచి తిరిగి వస్తూ ఈ వారంలో స్పాక్‌తో సమావేశమయ్యారు. కాంగోలో కటాంగాను విలీనం చేయాలని ఉభయులు సమితిని అభ్యర్థించారు.

కటాంగా ఖనిజసంపద కాంగో అంతటికి వినియోగం కావడంలేదు సాంకేతిక సహాయం చేయడం నిమ్మరియోజనమని స్పాక్ అన్నట్టు తెలుస్తున్నది

కటాంగాలోని రాగి గనుల కంపెనీ కటాంగాకు వస్తువు చెల్లించకుండా కాంగో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించేటట్టు ఆ కంపెనీ పై విలియినంత వరకూ వత్తిడి తీసుకురాగలమని కూడా స్పాక్ హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

కాంగోనుంచి కటాంగా విడిపడిన నాటినుంచి ఈ కంపెనీ కాంగో ప్రభుత్వానికి పన్ను చెల్లించనందున సుమారు 400 లక్షల డాలర్ల ఆదాయం తగ్గింది.

ఈ వివాదంలో మధ్యవర్తిత్వాన్ని నెరపవలసిందిని కాంగో మంత్రులు కాకాగా స్పాక్ తీరస్కరించినట్టు సుత్యవ రిత్వపు వ్యవహారం సమితి చేయవలసినదని ఆయన అన్నట్టు తెలుస్తున్నది.

కాంగోలో కటాంగా విలీన మయితే ఉప ప్రధానతో సహా ముగ్గురు కటాంగీయులకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని వారన్నారు.

వచ్చే వారంలో కాంగో సెనేట్ రాజ్యాంగాన్ని మార్చనున్నదని తద్వారా ఫెడరల్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రాలకు ఎక్కువ స్వాతంత్ర్యాధికారాలు సంక్రమిస్తాయని కూడా వారన్నారు. (ఎ. పి.)

నియంతృత్వానికి వ్యతిరేకత

:(O):

అయూబ్ రాజ్యాంగాని ఖండిస్తూ ఢాకాలో అఖిలపక్ష సభ

ఢాకా జూలై 9

అయూబ్‌ఖాన్ ప్రవేశపెట్టిన రాజ్యాంగాన్ని దుయబట్టి పూర్తి ప్రజాస్వామిక రాజ్యాంగం పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వం ఏర్పాడాలన్న కోరికను వెలిబుచ్చడానికి లోగడ అధికారంలోను ప్రతి పక్షాలలోను వుండి యిప్పుడు రద్దు అయిన అన్ని రాజకీయ పక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు నిన్న ఒకే వేదిక పై సమావేశమైనారు.

ఇక్కడ స్టేడియంలో ఏర్పాటైన బహిర్మండమైన బహిరంగ సభకు మాజీ ముఖ్యమంత్రి నూరుల్ అమీన్ అధ్యక్షత వహించారు వయోజన వోటింగ్ పద్ధతిపై ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తయారు చేసిన రాజ్యాంగం మాత్రమే ప్రజలకు సంతృప్తికరం కాగలదని స్పష్టపరుస్తూ సమావేశపెట్టిన తీర్మానాన్ని ప్రజాసమూహం పూర్తిగా బలపరచింది. తీర్మానం పట్ల అంగీకార సూచకంగా అక్కడ సమావేశమైన అశేష ప్రజానీకం హర్షధ్వానాలు చేసింది

ప్రస్తుతం అచరణలో వున్న ప్రజాస్వామ్య మాత్రాలకు విరుద్ధంగా పాకిస్తాన్ నెలకొన్న రాజ్యాంగం దుర్దుపడిందని తీర్మానంలో విమర్శించారు.

ప్రస్తుత రాజ్యాంగం వల్ల జాతీయ సమైక్యత సామరస్యం సిద్ధించవని తూర్పు పాకిస్తాన్ పౌరులు విశ్వసిస్తున్నట్టు పేర్కొని. సర్వ స్వతంత్రమైన పాకిస్తాన్‌కు ప్రజాస్వామిక సూత్రాలపై ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థలో పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వం ఏర్పాటుకు అనుగుణ్యమైన రాజ్యాంగ రచనకు వయోజన ఓటింగు పద్ధతిపై రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పాటు కావాలని అసందిగ్ధంగా కోరారు.

సుహ్రవర్ది హుసేన్‌షాహీద్ అలీ, ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ మొదలగు నాయకులను నిర్బంధంలో పెట్టినందును తీవ్ర అసమ్మతి ప్రకటించి విద్యార్థులు రాజకీయ నాయకులు. పత్రికా విలేకరులపై పైశాచిక శాసనంక్రింద విధించిన శిక్షలను తక్షణం రద్దుచేయాలని తీర్మానంలో పేర్కొన్నారు

రాజకీయ పార్టీల నిర్మాణంపై ఏ విధమైన ఆంక్షలు వుండరాదని కూడా కోరారు

"నిర్బంధ విధానం అంతమొందాలి" "రాజకీయ ఖైదీలను విడుదలచేయాలి" అనే నినాదాలు ప్రాసిన అట్టలతో వేదికను అలంకరించారు.

పాకిస్తాన్ రాజ్యాంగ వ్యవస్థను నిర్లక్ష్యించడానికి దేశంలోని అన్నివర్గాలకు చెందిన ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు కావాలని సభకు అధ్యక్షత వహించిన నూరుల్ అమీన్ ఉపన్యాసంలో సూచించారు.

పీపుల్ పార్టీ అయుబ్‌ఖాన్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం అతను ఒక్కడికితప్ప యితరులు ఎవ్వరికీ ప్రాతినిధ్యం వహించడం లేదని మాజీ ముఖ్యమంత్రి అతార్ రహమాన్ చెప్పినప్పుడు సభికులలోని అన్ని వర్గాలనుంచి "సిగ్గు సిగ్గు"అన్న కేకలు మిన్నుముట్టాయి ఇటీవలనే నిర్బంధంనుంచి విడుదలైన అవామిలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్ సైనిక శాసనం పాలనను ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ సుహ్రవర్దీ యితర నాయకుల నిర్బంధాన్ని నిశితంగా విమర్శించినప్పుడు కూడా ప్రజలు హర్ష ధ్వానాలుచేశారు.

అమెరికాలో ఉన్నత విద్యకు మరొక భారత విద్యార్థి పయనం

న్యూఢిల్లీ, జూలై 9

ఇండియాలోని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ యు. ఎస్. ఏ. ఐ. డి) అధ్వర్యాన మరొక భారత విద్యార్థి అమెరికాలో నెదర్లాండ్స్‌లో ఉన్నత విద్యకోసం ఈ వారాంతంలో బయలుదేరి వెళ్ళాడు ఈయన 8000 వ భారత విద్యార్థి కె. వి. కలోశే పద ముగ్గురువ్యవసాయ నిపుణులబృందంలో ఇతనొకడు

ఇప్పటి యు ఎస్. ఏ. ఐ. డి. దీని శాఖలకు ఇంతకుముందు ఇండియాలో పని చేస్తుండిన సాంకేతిక సహకార సంస్థ (టి. సి. యం) అధ్వర్యాన సాగిన వివిధ కార్యక్రమాల క్రింద భారత విద్యార్థులు అమెరికాలో వ్యవసాయం, పరిశ్రమలు ప్రజారోగ్యం వైద్యం విద్య పరిపాలన వగైరా రంగాలలో శిక్షణ పొందారు

"అమూల్యమైన ఇట్టి కార్యక్రమాలు" నిర్వహిస్తున్నందుకు భారత ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ ట్రెయినింగు డైరెక్టరు డాక్టర్ కె. సి. రామచలదాని యు. ఎస్ ఎ ఐ కృషిని ప్రశంసించారు. విద్యా కార్యక్రమాలకు సహాయ పడుతున్నందుకు పోర్టు, రాకీఫెల్లర్ వంటి అమెరికన్ ధర్మసంస్థలను కూడా ఆయన కొనియాడారు

ఇండియాలో యు ఎస్ ఏ ఐ డి వ్యవసాయ విభాగపు ప్రధానాధికారి శ్రీ కే. జి జాన్సన్ ఈ కార్యక్రమాల లక్ష్యాలలో ఒకటి ఒకరిమంచి ఒకరు వేర్పుకొనే నిమిత్తం వివిధ దేశాల వారిని ఒకటిగా చేర్చటం అన్నారు.

సహకార వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

(1వ పేజీ తరువాయి)

చేసే పని చెబుతబడింది

ఆర్థిక ఆదాయాల మార్గాలు

గ్రామ సహకార పరపతి సంఘాలు ప్రణాళిక క్రింద విస్తృత పరపతి కార్యక్రమాలను నిర్వహించటానికి వీలుగా వాటి ఆర్థిక ఆదాయ మార్గాలను అభివృద్ధిచేసే ఉద్దేశ్యంతో వాటి మూలధనాన్ని డిపాజిట్లను పెంచించటానికి లక్ష్యాలను నిర్ణయించటం జరిగింది. 1961-62అంతం వాటికి గ్రామ సంఘాలలో వున్న సభ్యులవాటా మూలధనం రు. 4.07 కోట్లు డిపాజిట్ల మొత్తం రు. 0.87 కోట్లుకు వర్తమానం సంవత్సరానికి ఈ వాటా మూలధనం రూ 5.05 కోట్లకు డిపాజిట్లు మొత్తాన్ని రూ 2 కోట్లకు పెంచాలని సంకల్పించబడింది

సహకార పరపతి విషయాలకు సంబంధించి నియమించబడిన నిపుణుల సంఘం వారు చేసిన సిఫార్సులను పురస్కరించుకొని ప్రభుత్వం గ్రామ సహకార సంఘాల వాటా మూలధనానికి నిధులు చెల్లించటానికి సమ్మతించింది.

ద్రవ్యం సమకూర్చేసంస్థలుగా వ్యవహరిస్తున్న అపెక్సు కేంద్ర సహకార బ్యాంకులు ప్రణాళికల క్రింద పరపతి లక్ష్యాలను సాధించటంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. 1962 మార్చి 31వ తేదీ వాటికి మొత్తం నిర్వహణ మూలధనం అపెక్సు బ్యాంకుల విషయంలో రు. 28కోట్లు కేంద్ర బ్యాంకుల విషయంలో రు.31కోట్లు దాటింది. డిపాజిట్ల రూపేణా రు. 9.11 కోట్ల మేరకు పొదుపును కూడా ఈ బ్యాంకుల్లో చేయడం గలిగాయి. జరుగుతున్న సంవత్సరాంతానికి మొత్తం డిపాజిట్లు మరు. 10 కోట్లకు పెంచాలని సంకల్పించబడింది

ఆ తేదినాటికి అన్ని స్థాయిలలోను వ్యవసాయ పరపతి సహకార సంఘాల వాటా మూలధనానికి ప్రభుత్వం తమ వితరాళంగా రు. 2-42 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. కేంద్ర భూమి తనఖా బ్యాంకులను కలుపుకొని అన్ని స్థాయిలలో పరపతి సంస్థల వాటా మూలధనానికి ప్రభుత్వం యిచ్చి వితరాళం క్రింద 1962-63 బడ్జెట్ లో రూ 65 లక్షల మొత్తం కేటాయించబడింది. ప్రభుత్వం అందజేసే యీ సహాయం వల్ల మూ తమకమే ఆదాయ మార్గాలను పెంపొందించుకోవడానికి యీ అపెక్సు బ్యాంకులు, కేంద్ర బ్యాంకులు సాగించే స్వయం కృషి వల్ల మూ అని రిజర్వు బ్యాంకు నుంచి అప్పులు పొంద గలుగు తున్నాయి. వీటివల్ల వ్యవసాయ పనులకు, పంటల క్రయ విక్రయాలకు కార్యాధికంగా ద్రవ్య సహాయం చేయడానికి వీలు కలుగుతున్నది- వేర పరిహారి సహకార సంఘాలకు ద్రవ్యసహాయంచేసే నిమిత్తం యిచ్చినదూ. మొత్తంకాకుండా 1961-62లో రిజర్వు బ్యాంకు ఇచ్చిన మొత్తం అప్పు దాదాపు రూ. 18 కోట్లు,

రిజర్వు బ్యాంకు నుండి వచ్చే ఆర్థిక సహాయంతో మధ్యకాలిక ఋణాలు రు. 125 లక్షల మేరకు 1961-62లో జారీచేయ బడ్డాయి. కాగా ఈ సంవత్సరం మరొక రు. 300 లక్షల మొత్తం సంపిడీ చేయడానికి ఉద్దేశించ బడింది.

అదనపు పర్యవేక్షక, నిర్వహణ సిబ్బందికయే ఖర్చు క్రింద అభ్యాంకులకు ఆర్థిక సహాయం కూడా లభింపజేయ బడుతున్నది. (ఎ. పి.)

ఎపెక్సు బ్యాంకుల లీనీకరణ

ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకులను హైదరాబాదు సహకార ఎపెక్సు బ్యాంకులను లీనీకరించే బిల్లు ప్రచురించబడింది అది సాధ్యమైనంత త్వరలో ఈ సభలో ప్రవేశ పెటబడుతుంది.

సహకార సంఘాలద్వారా స్వల్పకాలిక పరపతి సౌకర్యాలను అందజేసే పథకాన్ని పరిపక్వ చేయబడ్డ 6 బ్లాకులలో 1-6-1962 లగాయతు ప్రయోగాత్మకంగా అమలు పరచారు. విశాఖపట్నం తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి నెల్లూరు కర్నూలు. కడప జిలాలో జిలా కొకటి చొప్పున ఇది అమలులో వున్నది. ఇంతకు పూర్వం రెవిన్యూ వ్యవసాయ శాఖలు, బ్లాకు అధికారి వర్గాలు ఇచ్చే స్వల్ప కాలిక ఋణాలు ఈ పథకం క్రింద అప్పచేయ బడ్డాయి కావలిసిన ఋణసౌకర్యాలన్ని సహకార సంఘాల ద్వారానే లభింపజేయబడుతున్నాయి. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న నిధులు కూడ సహకార సంఘాల ద్వారానే అవసరమైనప్పుడు ఇవ్వబడుతూ ఉన్నాయి ఈ పథకపు ఫలితాలు ప్రోత్సాహజనకంగా వున్నాయి. ఈ పథకం క్రింద ప్రయోజనాలు పొందే గ్రామీణ కుటుంబాల సంఖ్యా సహకార సంఘాలు ఇచ్చే ఋణాలు ఎక్కువ కావడమే ఇందుకు నిదర్శనం ఫలితాలు ప్రోత్సాహజనకంగా వుండడం వల్ల 1961-62 లో ప్రభుత్వం వారు ఈ పథకాన్ని ఆంధ్రప్రాంతంలో మిగిలిన నీ జిల్లాలలోనూ జిలా కొకటి చొప్పున నుకైదు బ్లాకులకు ఈ పథకం విస్తరించ జేశారు

దీర్ఘకాలిక పరపతి సౌకర్యాలు:-

వ్యవసాయ రైతులకు దీర్ఘకాలిక పరపతి సౌకర్యాలను కలుగజేసే నిమిత్తం రెండవ ప్రణాళిక అభుకు 104 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు పని చేస్తూండేవి. 1961-62 సంవత్సరంలో 11 కొత్త బ్యాంకులు నెలకొల్పేరు. వీటితో రాష్ట్రంలో మొత్తం బ్యాంకుల సంఖ్య 115కు పెంచ బడింది. వారిచ్చిన ఋణాలు ఆ సంవత్సరానికి సంవత్సరం అధికమౌతున్నది. 1955-56లో రు. 62 లక్షలు ఇవ్వగా 1960-61లో రు. 175 లక్షలు వరకు పెరిగింది 1961-62కు లక్ష్యం రు. 265 లక్షలు. 1962 మార్చి మాసాంతానికి 802 లక్షల మేరకు ఋణాలు ఇవ్వబడ్డాయి. 1962-63కు లక్ష్యం రు. 345 లక్షలు కాగా గత సంవత్సరం సాధించిన లక్ష్యం 600 లక్షల రూపాయలు ఈ కార్యక్రమం అమలులోవున్న అపెక్స బ్యాంకులు పాత్రికులకు ఎక్కువ ప్రాంతాలను సాగు క్రిందికి తీసుకు రావడానికి ఏర్పాటైన కార్యక్రమాన్ని కనుగుణంగా రూపొందించ బడింది.

కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఋణాలిచ్చే కార్యక్రమాన్ని అమలు పరచడానికి వీలుగా ప్రభుత్వం వారు 42 లక్షలు స్టేటు బ్యాంకు 50 లక్షలు రూపాయలు స్వల్పకాలిక ఋణ పథకం క్రింద ఏటా ఇవ్వడం జరుగుతుంది ఈ మొత్తం చాలనందున స్టేటుబ్యాంకు మండినగదు పరపతిపరిమితిని 100 లక్షల వరకు పెంచే ప్రతిపాదన పరిశీలనలో వున్నది.

ఆంధ్ర సహకార మార్కెటింగు సమాఖ్య నిర్వహించిన పాత్రను మంత్రి ప్రశంసించారు. యీ సమాఖ్య బాటా మూలధనం రు. 4.85 లక్షలు. అందులో ప్రభుత్వం యిచ్చింది. రు 2 లక్షలు. ముఖ్యమైన మార్కెటింగు కేంద్రాల నుంచి 10 000 టన్నుల వేరుశనగను సేకరించి గింజలు తీసి గానుగు పట్టి వెనుకుతతిలోపం మానెగానుగ పిండిని సరఫరా చేసేటందుకు యీ సమాఖ్య సేటు క్రేడింగు కార్పొరేషనతో వొప్పందం చేసుకున్నదని తెలిపారు.

పంచదార ఫ్యాక్టరీలు

సహకార రంగంలో పంచదార ఫ్యాక్టరీలను జయప్రదంగా స్థాపించి నడపగలగమన్నది ఈ రంగంలో సాధించిన ఘన విజయం. ఉత్పత్తి దారులే స్వయంగా వీటిని స్థాపించి నిర్వహిస్తారు. గత 20 సంవత్సరాలుగా వీటి కొప్పాకలో ఒక సహకార పంచదార ఫ్యాక్టరీ పనిచేస్తున్నది. దీనికి తోడు రెండవ ప్రణాళికలో అనుదాలవలన చోడవరం, చిత్తూరు, పాలకొల్లు నిజామాబాదులలో ఐదు సహకార పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులివ్వడము. సహాయం చేయడం జరిగింది.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయానికి మూడవ పంచవర్ష ప్రణాళికక్రింద అతిప్రాముఖ్య స్థానం యివ్వబడింది. సహకార వ్యవసాయం విషయంలో భారత ప్రభుత్వం నియమించిన పరిశీలక బృందం వారు సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయడం గురించి వీటికి చేయవలసిన సహాయ తీరును గురించి ఈ కార్యక్రమ నిర్వహణకు కావలసిన యంత్రాంగాన్ని గురించి కొన్ని సిఫారసులు చేశారు. ప్రతి జిల్లాలోను ఒక పైలటు ప్రాజెక్టు వంతున్ని అమలు పరచమని కూడా వారు సిఫారసు చేశారు సహకార వ్యవసాయం త్వరిత గతిని విస్తరణ పొందేటందుకు ఈ పైలెటు ప్రాజెక్టులు తోడపడతాయి ఈ సిఫారసుల జాతీయ ప్రధానంగా అమోదించటం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వంకూడ ఒక కమిటిని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో సహకార వ్యవసాయం అభివృద్ధికగాను తీసుకొనవలసిన చర్యలను అవలంబించవలసిన మార్గాలను గురించి ఈ కమిటీ కూడా సిఫారసులు చేసింది ప్రభుత్వం సహకార వ్యవసాయ పలహా మండలి అన్న పేరుతో ఒక బోర్డును ఏర్పాటు చేసింది. ఈ మండలి ఈ విషయమై అన్ని సిఫారసులను పరిశీలించి కొన్ని సూచనలు చేసింది. ప్రభుత్వం ఈ సిఫారసులు సూచనలు అన్నిటిని జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఇటీవలే ఈ విషయంలో విధాన నిర్ణయాలు చేసింది.

రాష్ట్రంలో సహకార వ్యవసాయాభివృద్ధి కోసం మూడవ ప్రణాళికలో రు. 40 లక్షల మొత్తం కేటాయించబడి ది. ప్రతి జిల్లాలోను ప్రారంభించమన్న 20 పైలెటు ప్రాజెక్టులలో 200 సంఘాలను ఏర్పాటు కావడం ఇతర ప్రాంతాలలో విలైనన్ని అదనపు సంఘాలు అవసరత అనే ఏర్పాటు అయేటట్టు చూడటం అన్నవి ఈ కార్యక్రమంలో చేరి వున్నవి. ఈ కార్యక్రమ నిర్వహణకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక జాయింటు రిజిస్ట్రారును నియమించింది.

సహకార వ్యవసాయ సంఘాలలో పని చేసేటందుకు కావలసిన కార్యదర్శులకు ఉద్యోగులకు శిక్షణ యివ్వటం కోసం రాజేంద్ర నగరులోని గ్రామసేవకుల శిక్షణ కేంద్రంలో విభాగం ఏర్పాటుకు సంబంధించిన పతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

కడప, కర్నూలు, గుంటూరు శ్రీకాకుళం, నెల్లూరు ఖమ్మం జిల్లాలు ప్రతి ఒక్కదానిలోనూ ఒక్కొక్కటి చొప్పున 8 పైలెట్ ప్రాజెక్టు లను ప్రారంభించేందుకు ఒక్కొక్క పైలెట్ ప్రాజెక్టులో 5 సంఘాలను ఏర్పాటు చేసేటందుకు. యితర ప్రాంతాలలో 15 సంఘాలకు తక్కువగా కుండే సంఘాలు నెలకొనేటట్లు చేసేందుకు 1961-62 కార్యక్రమంక్రింద ఉద్దేశించబడింది.

చేనేత పరిశ్రమ

సహకార సంఘాలు అత్యంత ప్రగతిని సాధించిన మరో రంగ మేమిటంటే చేనేత పరిశ్రమ.

మూడవ పంచవర్ష ప్రణాళికలో వ్యయం రూ 5.40 కోట్లుగా ప్రణాళికా సంఘం నిర్ణయించింది. చేనేత పరిశ్రమ అభివృద్ధి కొరకు 1961-62 సంవత్సరానికి నవరించిన వార్షిక ప్రణాళికా కేటాయింపు రు 67.89 లక్షలు మొత్తం అందులో 99.6 ఖర్చుపెట్టబడింది 1961-62లో 500 మంది బయట సభ్యులను సహకార సంఘాలలో చేర్చుకోవడం 6888 మంది సభ్యుల వాటా మూలధనాన్ని ఎక్కువ చెయ్యటం జరిగింది. ఈ పరిశ్రమ పాంచేకిక సామర్థ్యాన్ని మెరుగు పరచడానికై మేలు రకపు పరికరాలు పరఫరా చేయబడినాయి ఆంధ్రచేనేత సహకార సంఘం వారు మంగళగిరిలో స్థాపించిన కేలండరింగుప్లాంటుతో సంవత్సరం పనిప్రారంభించింది. రిజర్వుబ్యాంకు పైనాన్సు పథకం క్రింద

ప్రపంచ వ్యాప్తంగా స్వాతంత్ర్యాన్ని

:(0):

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ హర్షం

ఫిలడెల్ఫియా, జులై 8

అమెరికన్ కాలనీల ప్రజలు 186 సంవత్సరాల కిందటఈ దేశంలో రూపు దాల్చిన జాతీయ స్వాతంత్ర్య సిద్ధాంతం "ఈవాడు ప్రపంచంలో అసమాన శక్తి సంపన్నమయినది" అని ప్రెసిడెంటు కెన్నెడీ విశ్వాసం.

నేటి ప్రపంచంలో స్వాతంత్ర్య కాముక్య మిగతా అన్ని సమస్యలకంటె అతిముఖ్యమైనదని శ్రీ కెన్నెడీ చెబుతూ ఇలా అన్నారు బెర్లిన్ లాంటి సమస్యాత్మాం మొదలైన ప్రాంతాలలో నేటి స్వాతంత్ర్యమైనా సరే ప్రమాదకరమన్న ప్రజలలోని స్వాతంత్ర్య కాంక్ష అయినా సరే స్వాతంత్ర్యం పొందనున్న దేశాల విషయంలోనైనా సరే మిగతా అన్ని సమస్యలకంటె ఇదే ముఖ్యం. స్వాతంత్ర్యం పొందనున్న దేశాల చిక్కులను కొందరు స్వప్రయోజనానికి ఉపయోగించుకొని దాస్తుంటారు."

ప్రెసిడెంటు కెన్నెడీ బుధవారంనాడు అక్కడ ఇండిపెండెన్స్ హాలులో ఉపన్యసించారు. 1776 జులై 4వ తేదీన అమెరికన్ వలసప్రజలు బ్రిటిష్ పరిపాలనలోనుంచి విముక్తి పొందారు ఈ హాలులో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నారు.

ప్రెసిడెంటు కెన్నెడీ ఇంకా ఇలా ఉపన్యసించారు. "ప్రపంచంలో కాలనీలుగా ఉన్న చాలా వాటిలో స్వాతంత్ర్య సమరాలు సమాప్తం కాలేకున్నది. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన వల్ల ఉత్సాహపూరితులైన ఈ కాలనీల స్వాతంత్ర్య సాధనా ప్రయత్నాలు విజయం కావస్తున్న ఈ తరుణంలో అన్ని దేశాలు పరస్పరం ఆధారపడి ఉండాలనే ఒక మహోద్యమం మన ప్రపంచాన్ని మార్చివేస్తున్నది."

అన్నిన్న తత్వాలు కలిగివా స్వేచ్ఛగా ఉంటూ ఐకమత్యంతో శక్తివంతమైన ఉన్న పశ్చిమ యూరప్ దేశాలను అయన ఈ సందర్భంలో ఉదాహరణగా పేర్కొన్నారు.

పశ్చిమ యూరప్ దేశాల ప్రయత్నాలు ఫలిస్తాయని ఆశపడుతున్నది పశ్చిమ యూరప్ దేశాల సమైక్యత పట్ల ఆటన్నిటికీ సమాన రక్షణ ఉంటుంది. వర్తమాన దేశాలకు సహాయం అందుతుంది. వాణిజ్యావరోధాలు తగ్గుతాయి అన్ని ఆర్థిక, దౌత్య రాజకీయ రంగాలలోను అవిభక్త సమన్వయం కాగల అవకాశాలను రూపొందించుకోంటాయి. సమైక్య యూరప్‌తో అమెరికా సహకరించి అట్లాంటిక్ దేశాలు భాగస్వాములు కావడానికి చర్చలు జరుపడానికి సిద్ధంగా ఉన్నదని శ్రీ కెన్నెడీ ఉద్ఘాటించారు. "కొత్తగా ఏర్పడే పశ్చిమ యూరప్ యూనియన్‌కు ఒకటిగా ముప్పావు శతాబ్దాల క్రిందట ఏర్పడిన పాత అమెరికన్ యూనియన్‌కు పరస్పర ప్రయోజనం కలిగేటట్టు భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోగలరా అన్నా యన

అమెరికా తదితర స్వేచ్ఛా దేశాలు సమైక్య కృషి చేసినట్లయితే అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలో పేర్కొన బడినట్లు ప్రపంచ మంతటా ధర్మ పరిపాలన ఏర్పడ గలదు. ఆయా దేశాలలో విధిగా ప్రశాంతత ఏర్పడుతుంది. సమాన రక్షణ పరిస్థితులకు అవకాశం లభిస్తుంది ప్రజా క్షేమం వృద్ధి అవుతుంది స్వేచ్ఛ పరిఢవిల్లుతుంది అన్నారు శ్రీ కెన్నెడీ

"వర్తమాన దేశాల పేదరికాన్ని తూర్పు జర్మనీ ప్రజలకు ప్రభుత్వం హెచ్చరిక

బెర్లిన్ జూలై 8

జర్మన్ ప్రజాస్వామ్య పబ్లిక్ ప్రభుత్వం పశ్చిమ బెర్లిన్ ప్రజలకు చేసిన ఒక విజ్ఞప్తిని జర్మన్ రేడియో టెలివిజన్‌లు ప్రసారం చేశాయి జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ పై పశ్చిమ బెర్లిన్ అధికారులు దురాక్రమణ చర్యలను ఎక్కువ చేస్తున్నందువల్ల ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని యీ విజ్ఞప్తిలో హెచ్చరించబడింది ఈ విజ్ఞప్తిలో యిలా వుంది "జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సరిహద్దుపై కవ్వింపు చర్యలూ ప్రేలుళ్ళూ ప్రజా పోలీసులను హత్యచేయడం-యివన్నీ యాదృచ్ఛికంగా జరుగుతున్నవికావు; జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ పశ్చిమ బెర్లిన్ పాలకవర్గాలు అమరిస్తున్న విధానం ఫలితమేయిది పశ్చిమ బెర్లిన్ పరిస్థితి బాగు పడుతుందేమోనని అడిగినవారు. బ్రాండ్‌టు తదితరులు భయపడుతున్నారు. ఎందుకంటే పరిస్థితి చక్కబడడం వారి ప్రతికార విధానానికి విరుద్ధం"

"జర్మన్ ప్రజాస్వామిక భూభాగంపై స్వేచ్ఛగా కాల్పులు సాగించేందుకు పశ్చిమ బెర్లిన్ పోలీసులకు అధికారమివ్వాలని ఆ నగర అధికారులు ఉద్దేశిస్తున్నారు. జూన్ 26 న పశ్చిమ బెర్లిన్ సెనెట్‌లో యిదే ధోరణిలో మాట్లాడుతూ బ్రాండెట్ జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సరిహద్దులై కవ్వింపుచర్యలూ రైల్వేలైనుపై దాడి జరగాలన్నాడు"

పశ్చిమ బెర్లిన్ ప్రజలు శాంతి భద్రతలను కాంక్షిస్తున్నారు. అధికారుల దుస్సాహసిక విధానాన్ని అంత మొందించాలని గట్టిగా కోరుతున్నారు.

పశ్చిమ బెర్లిన్ ప్రజలు నగర శాంతి సంక్షేమాల పరిరక్షణకై చర్యలు తీసుకోవాలని ఈనగర శాంతియుత భవిష్యత్తు వారి కృషిపై ఆధారపడి వుంటుందనీ, పశ్చిమ బెర్లిన్‌ను సైనిక స్వేచ్ఛ నగరంగా మార్చడమే ఉత్తమ మార్గమని విజ్ఞప్తి చేయ బడింది

అప్జల్ గంజ్‌లోని దుకాణంలో పేలుడు

హైదరాబాదు, జులై 8

అప్జల్ గంజ్ ప్రాంతంలోని ఒకదుకాణంలో విద్యుచ్ఛక్తి తీగల చిన్న ఉండ ఒకటి పేలి నలుగురు వ్యక్తులు ఈ రోజుగాయపడి వారని తెలుస్తున్నది వీరిలో దుకాణదారు కూడా ఉన్నారు దీర్ఘకాలం క్రితం యితడు చిన్న తీగలు బిగించిన ప్లగ్‌లను కొన్నాడట. వాటినుండి లాగిని తీయాలన్న ఉద్దేశ్యంతో ఈ తీగలను కాలవటానికి అతను ఈరోజు ప్రయత్నించి అకస్మాత్తుగా అవి పేలి అక్కడ ఉన్న నలుగురికి గాయాలు తగిలాయి.

గాయపడిన వారంతా వెంటనే ఆస్పత్రికి వెళ్లారు. వారిలో ఒకరి మాత్రం ఇన్-పేషంటుగా చేర్చుకొని మిగతా వారరని చికిత్స తరువాత పంపివేశారు.

ఈ సంఘటనను గురించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (ఏ. ఎన్. ఎస్)

తెనాలి గుమాస్తాల సంఘం

తెనాలి జులై

తెనాలి పట్టణ వర్తక గుమాస్తాల సంఘ వార్షిక సర్వ సభ్య సమావేశం 6వ తేదీన సంఘ కార్యాలయంలో శ్రీ మునగాల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగి నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గంను ఎన్నుకొన బడినది

ప్రెసిడెంటు:- శ్రీ పి. వి. వి. గోపాలస్వామి, వైస్ - ప్రెసిడెంటు:- శ్రీ హిమవంతరావు. ప్రధాన కార్యదర్శి:- శ్రీ మునగాల కృష్ణమూర్తి. సహాయ కార్యదర్శులు:- శ్రీ కొండవేటి రంగారావు శ్రీ అవ్వారు రామచంద్రరావు.

కోశాధికారి:-శ్రీ గార్లపాటి సత్యనారాయణమూర్తి.

హైదరాబాద్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడుగా "ఆంధ్రభూమి" "డక్కన్ క్రానికల్" పత్రికల మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె ఆర్ నందగోపాల్‌కు "పటాభిషేకం" జరిపినప్పటి దృశ్యం.

సరిహద్దు సంఘటనలపై సమితికి ఇజ్రాయిల్ ఫిర్యాదు

:(0):

ఇటుపై జరగకుండా జోర్డాన్‌పై పత్తిడి తేవాలని అభ్యర్థన

జెరూసలెం జులై 9

గత బుధవారం జోర్డాన్ సైనికులు సరిహద్దును అతిక్రమించి ఇద్దరు ఇజ్రాయిల్ సైనికులను, ముగ్గురు పౌరులనూ వధించిన సంఘటనకు ఇజ్రాయిల్ తీవ్రంగా పరిగణిస్తున్నదని సమితికితెలిపినట్టు విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ సంఘటనపై సమితిలోని తమ ప్రతినిధుల ద్వారా గత వారంలో నిరసన ప్రకటించినట్టు అయన పేర్కొన్నారు

ఇటువంటి లేఖనే మరొక దానిని ఇజ్రాయిల్ రాయబారి అమెరికా విదేశాంగ శాఖకు అందజేసినట్టు కూడా ఈ ప్రతినిధి తెలిపారు.

ఈ విధమైన సరిహద్దు సంఘటనలు ఇకమీదట జరగకుండా నివారించడానికై జోర్డాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపమని సమితి అమెరికాలు రెంటినీ ఇజ్రాయిల్ అభ్యర్థించినట్టు ఆయన అన్నారు. (ఎ. పి.)

ఏలూరులో స్థానికసంస్థల డైరెక్టర్ తనిఖీ

[ఆంధ్రభూమి విలేఖరి]

ఏలూరు, జూలై 9

ఇటీవల స్థానిక సంస్థల డైరెక్టర్ ఇక్కడకు వచ్చి. ఏలూరు పురపాలక సంఘ సభ్యులతో ప్రజల ఇబ్బందుల గురించి చర్చించారు.

మోతేకృష్ణారావు "స్థానిక సంస్థలచరిత్రలోసభ్యులతోడైరెక్టర్ చర్చలుజరపడంఅపూర్వం" అని పేర్కొన్నారు

ఏలూరులో రెండు ఉన్నత పాఠశాలలను మున్సిపాలిటీ నిర్వహిస్తుండడం వల్ల మిగిలిన ప్రజోపయోగమైన పనులు చేయడానికి వీలులేకుండా వుందన్నారు.

శ్రీ యస్. నరసింహారావు ఏలూరులో విధి దీపాలస్థితి అధ్వాన్నంగా వుందంటోందన్నారు. విద్యుచ్ఛక్తి కార్పొరేషన్ సమక్షంలో చర్చలు తీసుకొనడం లేదని ఆరోపించారు.

శ్రీ మర్రి రాములు మాట్లాడుతూ పురపాలక సిబ్బంది మున్సిఫల్ పార్టీ రాజకీయాల్లో లోపాయికారీగా సంబంధం వుండడంవల్ల సరిగా పనిచేయడం లేదని విమర్శించారు

శ్రీ మోతే కృష్ణారావు కూడ పై ఆరోపణలో నిజం వుందని పేర్కొన్నారు.

డైరెక్టర్ కొత్తగా నిర్మించిన మార్కెట్‌ను శీఘ్ర సంక్షేమ కేంద్రాన్ని తనిఖీ చేశారు

శ్రీ కందుల సూర్యనారాయణ మాటాడుతూ "అసలు ఏలూరు పురపాలక సంఘంలో ఇన్ని లీలలకు కారణం సిబ్బంది స్వార్థమే" అని వెల్లడించారు.

తక్షణం ఏలూరులో చేయవలసిన పనుల గురించి చెయిర్మన్ శ్రీ సూర్యనారాయణ కూడా నొక్కి చెప్పారు.

ట్రాక్టర్లు నడిపే వారికి ప్రమాదం తప్పించే వాహనం

న్యూఢిల్లీ జూలై 9

నడుస్తూ నడుస్తూ మధ్యలో ఒక ట్రాక్టరు బోల్తా పడిన దనుకోండి అప్పుడు నడిపే వానికి ప్రమాదం నివారించే 'కాబ్'ను బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసినది. ఇటువంటి "బగ్గీ"ని తయారు చేయడానికి అట్టే ఎక్కువ ఖర్చు కాదని కూడా తేలినది. ఈ సౌకర్యం అమర్చితే ప్రమాదంలో ట్రాక్టరు క్రిందపడడు చోదకుడు. బగ్గీపై భాగంలో కొమ్ముల వంటి పరికరము అమర్చితే ప్రమాదంలో ట్రాక్టరుకు నష్టం తగ్గుతుంది.

చైనా పిల్లకోసం ఆంగ్ల కుటుంబాల తహ తహ

సింగపూర్ జులై 8

చైనా దేశపు అనాథ శిశువును ఒక బ్రిటిషు కంపెనీ డైరెక్టరు అతని భార్యదత్తు తెచ్చుకోవడంతో చైనా పిల్లలను దత్తు తెచ్చుకొన గోరే ఆంగ్ల కుటుంబాలు చాలా వాటి నుంచి విచారణలు వచ్చాయి హాంగ్ కాంగ్ లోని కాన్సెప్ట్ మెట్లపైన దిక్కులేకుండా ఉండిన మూడేండ్ల పిల్ల పిక్ యక్‌ను ఒక సిగరేట్ల ఉత్పత్తి కంపెనీ డైరెక్టరు మిస్టర్ పాట్రిక్ డి నెయిల్ డవ్ అతనిభార్య దత్తు తెచ్చుకున్నారు. వాళ్ళే యీ విషయం తెలిపారు. రెండు నెలల క్రితం అతనూ తన భార్యా పిక్ యక్‌తో సహా లండన్‌కు వచ్చినప్పుడు ప్రజలు పత్రికల వాళ్ళు పెద్ద యెత్తున వారికి ఆహ్వానం చెప్పారనిడన్ అన్నాడు వాళ్ళు పిక్ యక్‌ని దత్తత చేసుకొన్న ఫలితంగా అనేక ఆంగ్ల కుటుంబాలు చైనా దేశపు అనాథ శిశువుల్ని దత్తత చేసుకోవాలని విచారణలు చేశారని కూడా అన్నాడాయన. పిక్ యక్ ఆంగ్ల భాష బాగా మాట్లాడడం మొదలు పెడుతున్నాడని.

బ్రెజిల్ ప్రధానిగా ఫ్రాన్సిస్కో రోషా నియామకం

బ్రెజిలియా జూలై 9

బ్రెజిల్ ప్రధానిగా సోవిల్ డెమోక్రాట్ ఫ్రాన్సిస్కో రోషా అధ్యక్షుడు జానో గౌలార్ట్ నియమించారు. (ఎ. పి)

ఈగల నిర్మూలనకు కృషి

న్యూఢిల్లి, జులై 8

భారత దేశంలో ఈగలను నిర్మూలించడం కొన్ని దశాబ్దాల వరకూ సాధ్యపడక పోవచ్చు కాని అందుకు చర్యలు తీసుకోవడం అవసరం ప్రజల ప్రధమ శత్రువైన యీగలను నిర్మూలించేందుకు సంవత్సరం పొడుగునా. ముఖ్యంగా పాలీనా జులై మొదటి వారంలో జరిగే యీగల నివారణ వారోత్సవంసందర్భంగా కేంద్రీకృత స్థాన కృషి జరుగుతోంది

ఈగలు వ్యాధులను వ్యాపింప చేస్తాయని వేరే చెప్పనక్కర లేదు అయితే ఆ ప్రమాదం తీవ్రతను గురించి తెలుసుకోవడం అవసరం. ఈగలు వ్యాపింపచేసే వ్యాధులిని. టైఫాయిడ్ కలరా రక్తగ్రహిణి అతిసారేచన రోగం క్షయ ఈ రోగాల వల్ల మరణించే వారిలో అధికులు ఈ రోగం ద్వారా వ్యాధిగ్రస్తులైన వారే.

చెత్త, చెదారం, ఉమ్మి మల మూత్రాదులు ఎరువులూ మొదలైన ఈగలను ఆకర్షిస్తాయి. వీటిపై వాలిన ఈగ ఆహార పదార్థాలపై వాలగానే అని కలుషిత మవుతాయి అది ఘన పదార్థాన్ని తినలేదు అందువల్ల అది తన కాళ్ళతో దానిని తొక్కి దాని లాలాజలంలో ఆహార పదార్థాన్ని మొత్త బరుస్తుంది. దానిలో ఆహార పదార్థం కలుషితమవుతుంది దానిని భుజించిన వారు వ్యాధి గ్రస్తులవుతారు

ఈగల సంఖ్య వేల రెట్లలో పెరుగుతూ వుంటుంది. ఆడ ఈగ ఒక్కొక్క దఫాకు 100 నుంచి 150 గుడ్లు చొ॥ 600 నుంచి 900 వరకూ గుడ్లను పెడుతుంది. ఈ గుడ్లు తెల్లగా కోలగా వుంటాయి. అంగుళంలో 20 వంతు పొడుగు వుంటాయి. తెనుగావుండే చెత్తచెదారంపై ఈగలు గ్రుడ్లు పెడతాయి, ఎనిమిది రోజులలో అవి ఈగలుగా మారతాయి. 20 రోజులలో అవి పెద్దవవుతాయి. ఆ తరువాత దాదాపు 4 రోజులలో ఆడ ఈగ గుడ్లు పెట్టడం మొదలెడతుంది.

ఈగల బెడదలేకుండా చూడాలంటే ఈగల సంఖ్య పెరగకుండా చూడాలి. ఈగల శాకిడిలేకుండా తగు రక్షణ తీసుకోవాలి వంటింటి చెత్త చెదారాలనూ రద్దు పదార్థాలనూ మూడవున్న డబ్బాలో వేస్తూ తరువాత బయట పారవేయాలి. మురుగుదొడ్లను పరిశుభ్రంగా వుంచాలి. పశువుల పెంట ఇంటి దరిదాపులలో వేయకుండా చూడాలి. పరిసరాలలో మురుగు లేకుండా చూడాలి.

వంటిళ్ళలోకి భోజనశాలలలోకి ఈగలు లేకుండా చూసేందుకు తలుపులనూ కిటికీలకూ తీగల చట్రాలు బిగించాలి. ఆహార పదార్థాలను దీరువాలలో దాచాలి బయట వుంచినప్పుడు మూత వేసి వుంచాలి. ఉపయోగించనప్పుడు గ్లాసులను పాత్రలనూ పళ్ళాలనూ మూతవేసి వుంచాలి ఈగల బెడద నివారించేందుకు అప్పుడప్పుడు పైకేంద్రం వంటి క్రిమిహార పౌడర్లను కూడా వాడవచ్చును.

ఈగల నిర్మూలన వ్యాధుల నిర్మూలనే దేశంలో ఈగల బెడద నివారించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

కేప్ రాష్ట్రం నుంచి ఆఫ్రికన్ ప్రజలను తరలించాలట

:(0):

ప్రభుత్వానికి అధికార పక్షమైన నేషనల్ పార్టీ సూచన

జోహాన్స్‌బర్గ్ జూలై 9

ఆఫ్రికనులు నివశించే కేప్ రాష్ట్రం నుంచి సగం జనాభాను తరలించాలని అధికార పక్షమైన నేషనల్ పార్టీ ప్రభుత్వానికి సూచించింది

పశ్చిమ కేప్ రాష్ట్రం నుంచి తూర్పు రాష్ట్రంలోని ట్రాన్స్కి బంటుస్తాన్‌కు దాదాపు 6 లక్షల మంది ఆఫ్రికన్‌లను తరలించాలని అధికార పక్షం పథకం సూచించింది. ఈ పథకం పూర్తి అవడానికి 10 సళ్ళవైగా పడుతుంది.

ట్రాన్సిస్కోలో పూర్తిగానల వారు నివశించాలని ఆరాజ్యాంగం పేర్కొంటున్నది.

పశ్చిమ రాష్ట్రంలో రంగు జాతివారు అధికంగా నివశిస్తున్నారు. ఈ ప్రాంతాభివృద్ధికి రంగుజాతి వారు తమ దృష్టి కేంద్రీకరించడానికి వర్ణవివక్షణ విధానం దోహద మిస్తున్నది

శ్వేతజాతేతర వర్గాల రెంటి మధ్య వైతభాలు మొదలైన వాటివల్ల ఉత్పన్నమవుతున్న సంఘర్షణలను నివారించడానికై ఆఫ్రికనులను ఈ ప్రాంతంనుంచి తరలించాలని ఈ పథకాన్ని సూచించారు.

వల్లజాతివారికి ట్రాన్సిస్కోలో తిరిగి స్థిరనివాసం కల్పించడానికి 100 లక్షల లాండ్లు వ్యయమవుతాయని నేషనల్ పార్టి మేమోరాండంవల్ల తెలుస్తున్నది ఈ కార్యక్రమాన్ని రెండు దశలలో అమలు పరచవలసి ఉంది. పశ్చిమ రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలలో ప్రస్తుతం నివశిస్తున్న 117 వేల మంది వల్లవారిని మొదటి దశలో తరలించాలి మిగతా 880 వేల మందిని రెండవ దశలో తరలించాలి తద్వారా కేప్ రాష్ట్రంలో అధిక సంఖ్యాకులు వర్ణజాతుల వారు, కొద్ది మంది శ్వేత జాతీయులూ ఉంటారు.

రువాండా బురుండీలలో బ్రిటిష్ రాయబారి

లండన్, జూలై 9

రువాండా బురుండీలలో బ్రిటిష్ రాయబారిగా శ్రీ జేమ్స్ ముర్రే నియమితులైనారు. ఆఫ్రికాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆ రెండు దేశాల ప్రభుత్వాలకూ బ్రిటిష్ ప్రభుత్వం తరపున శుభావినందనలను ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ వంపించివారు.

ఉత్తమ బ్యాంకులకు బహుమతులు

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు జూలై 7

ఏలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌కు చెందిన వివిధ అనుబంధ బ్యాంకులు జిల్లాలో నిర్వహించిన పాత్రలకు అనుగుణంగా బహుమతులు నిర్ణయించడానికి కమిటి సమావేశం జరిపింది.

శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ కమిటిలో సభ్యులైన శ్రీ టి. జి. సామ్యూయల్ భీమవరం ఏలూరు. కోఆపరేటివ్ ఎఫ్ రిజిస్ట్రార్స్ కూడా పాల్గొన్నారు.

తడికల పూడి రూరల్ బ్యాంకు జిల్లా మొత్తంలో చక్కగా పని చేసినందుకు బహుమతి పొందింది. ఈ బ్యాంకుకు రజత రోలింగ్ కప్పు బహూకరించారు.

ఉనికిలిగ్రామ విశాల పరపతి సహకార సంఘానికి ఉత్తమ విశాల పరపతి సంఘంగా బహుమతి అందుకుంది. దీనికి ద్వితీయ బహుమతి లభించింది.

క్రింది సహకార సంఘాలు కూడా బహుమతులు పొందాయ్.

ఏలూరు ప్రాంతంలో కొప్పాక, భీమడోలు ప్రాంతంలో రామన్న గూడెం ధర్మాజీగూడెం, ప్రాంతంలో ప్రగడవరం తాడేపల్లి గూడెం ప్రాంతంలో రాచూరు కొవ్వూరు ప్రాంతంలో పాజంపూడి, నిడదవోలు ప్రాంతంలో కాడిమెళ్ల, నర్సాపురం ప్రాంతంలో మత్స్యపురి అత్తిని ప్రాంతంలో కుముత్ర నల్లి, పెనుగొండ ప్రాంతంలో పాతమూరు. అచంట ప్రాంతంలో వడిపూడి సొసైటీలు

యూనియన్‌లలో అత్తిలి యూనియన్‌కు ప్రధమ బహుమతి లభించింది. 60-61లో అత్తిలి పెనుగొండ నర్సాపురం బ్యాంకులకు చెందిన మావర్ వైజర్‌లకు ప్రధమ ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు రూపంలో వరుసగా రూ 100 రూ. 60, రూ, 40/-లు ప్రకటించారు.

మొత్తం బహుమతులకు రూ. 2500/-లు ఖర్చు అయిందని తెలుస్తోంది.

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి)లో అతిథి గృహం (గంధాలయం నిర్మాణం నిమిత్తం 10 వేల రూపాయలు ఎలూరు సెంట్రల్ బ్యాంకు మంజూరు చేసింది.

గుంటూరులో 169 లక్షల శిస్తు బకాయిల వసూలు

(ఆంధ్రభూమి విలేఖరి

గుంటూరు జూలై 9

ఈ ఫసలీ మొత్తానికి వసూలు కావలసిన భూమి శిస్తు 215 లక్షలనీ అందులో 169 లక్షలు వసూలు అయిందనీ జిల్లా మొత్తం మీద ఇంతగా వసూలు కావటం హర్షించ దగిన అంశమనీ గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రావణ కుమార్ విలేకరులతో అన్నారు.

రాజకీయ బాధితులకు 5700 ఎకరాలు భూములు లేనివారికి 5000 ఎకరాలు జూన్ ఆఖరు వరకు ఇవ్వటం జరిగిందని, వారికి పట్టాలు గూడ ఇవ్వబడినవని రొంపేరు ప్రాంతంలో ఎకరాకు రు 800 చొప్పున తీసుకొని 700 ఎకరాలు ఇవ్వటం జరిగిందని కలెక్టరు చెప్పారు. రాజకీయ బాధితులని ఇంకను 98 దరఖాస్తులు పరిష్కారం గావలసి యున్నవని, అది గూడ అచిర కాలంలోనే పూర్తి కాగలదని ఆయన అన్నారు.

కృష్ణాబ్యారేజ్ పథకంక్రింద 5700ఎకరాలుమాగాణిభూమి కావలసియున్నదని కాగా ఇప్పటి వరకు 800 ఎకరాలు మాగాణి అయినదని తెలియ జేయబడింది.

ఉపాధ్యాయ నియోజకవర్గం గురించి మాట్లాడుతూ జిల్లా మొత్తంమీద వారు 1600 మంది గలరనీ వీరి ఓటింగుకై 24 పోలింగు స్టేషన్లు ఏర్పాటు చేయబడినవని అన్నారు. పట్టభద్రుల ఓటర్లు (కృష్ణా గుంటూరు జిల్లాలు కలిసి) 6000 మంది. వీరి పోలింగ్ స్టేషన్లు 36 ఈ రెండింటికి ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా కలెక్టరు వ్యవహరిస్తారు.

కలెక్టరు ఇంకను అనేక విషయాలు ముచ్చటించారు. విపరీతంగా ఆయా వస్తువుల ధరలు పెరిగిపోతున్నవని, రిక్షావాళ్ళ చారీలు చాలా చారుణంగా ఉన్నవని విలేఖరులు ఆయనకు తెలియజేశారు నగరంలోఆనారోగ్య పరిస్థితులు చాలా ఎక్కువయినవనీ పారిశుద్ధ్యం బొత్తిగా పాడయిపోయిందనీ కలెక్టరుకు రిలేఖరులు తెలియజేశారు కొన్ని వివరాలు కూడ తెలియ జేయబడినవి.

గుంటూరులో సమాచార కేంద్రం ఇంతవరకు వెలకొల్పబడలేదనీ. జిల్లా పబ్లిక్ రిలేషన్సు అధికారుడు గూడ ఇంకను ఇచ్చటవేయిలేదని సమాచార శాఖా మంత్రి ఈ రెండు పనులు ఏప్రిల్ ఆఖరులోగానే పూర్తి కాగలవని చెప్పినప్పటికి ఇంతవరకు ఇవి జరగలేదని ప్రభుత్వం తక్షణం తగిన చర్యకుపక్రమిస్తుందని ఆశిస్తున్నామని విలేఖరులు చెప్పారు. (స్వ. పి.)

లండన్ రాజ భవనంలో కామన్ వెల్త్ దేశాల విద్యార్థులకు విందు

లండన్ జూలై 9

బ్రిటన్‌లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల కోసం ప్రత్యేకం ఒక విందును బంగ్ హామ్ రాజభవనంలో జూలై 9వ తేదీన రాణి ఏర్పాటు చేసినారు. ఇటువంటి విందులలో ఇదేమొదటి దాదాపు 500 ల మంది విద్యార్థులను ఆహ్వానించారు వారిలో 40 మందిభారతీయులున్నారు

ఎడింబరో ప్రభువూ రాణి రాజకుటుంబంలోని ఇతరులూ పాల్గొంటారు విందులో కామన్ వెల్త్ దేశాల హైకమీషనర్లను కూడా ఆహ్వానించారు,

తెలంగాణా గీతకార్మికుల ప్రతినిధుల సమావేశం

14న నగరంలో ఏర్పాటు

హైదరాబాదు జూలై 9

తెలంగాణా గీత కార్మికుల గ్రామ సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం యీ నెల 14వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు రామకోటిలోని బిలక్ మెమోరియల్ హాలులో జరుగుతుంది

సమావేశానికి హాజరై చర్చలలో పాల్గొనవలసిందిగా అన్ని సహకార సంఘాల కార్యకర్తలకు గీత పారిశ్రామిక సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న విజ్ఞప్తి చేశారు.

ఎ.యస్.యస్.

తక్కువ ఖరీదు ట్రాన్సిస్టర్ల తయారీ

న్యూఢిల్లి, జులై 9

పరిశ్రమలలో ఉపయోగానికి బ్రిటన్‌లో ట్రాన్సిస్టర్లను తయారు చేసే సంస్థలలో ఒక పెద్ద సంస్థ రూపొందించిన పద్ధతుల ఫలితంగా బాగా పనిచేసే నికి కన్ ట్రాన్సిస్టర్లు తక్కువ ఖరీదుకు తయారవుతున్నవి. ఇప్పుడు వాడుకలో ఉన్న ట్రాన్సిస్టర్ల వలే ఇవి అప్పుడప్పుడు అగిపోయే ప్రమాదం ఉండదు.

సముద్రంలో గూడా టెలిఫోన్ తీగెలకు నిర్మించడం వంటి పనులకు కూడా ఈ కొత్త ట్రాన్సిస్టర్లు బాగా ఉపయోగ పడుతవి

పూనాజిల్లా పరిషత్ బడ్జెట్‌లో సగభాగం విద్యా సౌకర్యాలకుఖర్చు

పూనా జూలై 8

పరిపాలనా వికేంద్రీకరణ చట్టాన్ని అనుసరించి మే నెల ఒకటవ తేదీనుండి రూపొందిన పూనాజిల్లా పరిషత్తు తన వార్షిక బడ్జెటులో సగ భాగాన్ని ఈ సంవత్సరం విద్యాసౌకర్యాలకే ఖర్చు పెట్ట నున్నదని తెలుస్తున్నది

ఈ పరిషత్తు వార్షిక బడ్జెట్ మొత్తము 202 75 990 రూపాయలు.

[సమాచార్]

బ్రిటన్‌లో మాలి రిపబ్లిక్ రాయబారి

లండన్ జూలై 9

బ్రిటన్‌లో మాలి రిపబ్లిక్ మొదటి రాయబారిగా ఎస్ గౌన్ డెట్ పే నియమితులైనారు లండన్‌లో ఉంటున్న ఫ్రెంచిభాష మాట్లాడే ఆఫ్రికా రాజ్యాల రాయబారుల శ్రీ పేనాలు గవ వాడవుతారు

మాజీ అధ్యక్షుడుశ్రీ మొడి కోకిటా కిందటి జూన్ లో అధికారికంగా బ్రిటన్ లో పర్యటించి వెళ్ళినసంగతి తెలిసినదే.

ఆదనపు శిస్తు బిలు

'లెజిస్లేచర్ పార్టీ సవరణలవల్ల పలితం శూన్యం'

—:(o):—

ఆందోళన విరమించరాదని శ్రీ రాజశేఖర రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు జూలై 9

ఆదనపు భూమి శిస్తు ప్రతిపాదనపై నిన్న కాంగ్రెస్ లెజిసెచర్ పార్టీ తీసుకున్న నిర్ణయం పన్ను హెచ్చింపు విషయంలో అంత పెద్ద మార్పేమీ లేదుకనుక పన్ను హెచ్చింపు ప్రతిపాదనలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం కొనసాగాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర రెడ్డి నేడొక ప్రకటనలో తెలియ జేశారు.

"ఈ సౌకర్యం ఉద్యమాన్ని విచ్ఛిన్న చేసే ఒక ఎత్తుగడ" మాత్రమేనని కూడా శ్రీ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

వ్యవసాయ వారులు సుఖపడుతుంగా ఉన్నారు. కాబట్టి వారిపై ఆదనపు పన్ను విధించ వచ్చునన్న వాదన యింకా పోలేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

'కానక సభలో బయటనే కాక పార్టీలోనే అధికార పక్షమైన కాంగ్రెసుకు పెద్ద వ్యతిరేకత వచ్చింది. కాని, మార్పులు చేసిన తరువాత కూడా ఈ పన్నుల భారం ఇంకా పదకొండు కోట్ల రూపాయిలు ఉంటుందన్న విషయం మనం విస్మరించ కూడదు.' అని కూడా శ్రీ రెడ్డి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

నిన్న ప్రతిపాదించబడిన మార్పుల తరువాత కూడా రైతు మెట్ట తీరువపై 50 నుండి 70 శాతం వరకు అధిక పన్ను చెల్లించటమే కాక దీనిపై పెరిగే సెస్ కూడా ఇచ్చుకొనవలసి యుంటుంది. అందువలన రైతుల కేదో ఉపయోగం జరిగినదన్న ప్రసక్తి లేదు. కాబట్టి ప్రజలూ, వివిధ రాజకీయ పక్షాలు తమ శక్తినంతా కేంద్రీకరించి ఉద్యమం కొనసాగించాలని నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో శ్రీ రాజశేఖర్ రెడ్డి కోరారు. (పి. టి. ఐ)

తంగూన్ విద్యార్థుల అల్లరికి రాజకీయ శక్తుల ప్రేరణే కారణం

సైనిక పాలన మండలి అధ్యక్షుడు నెవిన్ ఆరోపణ

రంగూన్, జూలై 9

శనివారంనాడు విద్యార్థులు చేసిన అల్లర్ల వెనుక "రాజకీయ హస్తం" ఏదో ఉందని. ఇటువంటి అల్లర్లకు వ్యతిరేకంగా గట్టి చర్యలు గైకొనటానికి బలాన్ని బలంతో ఎదుర్కొనడానికి నెమువాద బోనని బర్మా తిరుగుబాటు సైనిక ప్రభుత్వాధ్యక్షుడు జనరల్ నేవిన్ విద్యార్థులకు రేడియో ప్రసంగంలో హెచ్చరించాడు.

విద్యార్థుల ప్రయోజనాలు దెబ్బతినటం వలన చెలరేగిన ఉద్రిక్తతా మొన్నటి అవాంఛనీయ సంఘటనలకు కారణం కాదన్న సంగతి. కొన్ని రాజకీయ సంస్థలే వారు ప్రోత్సహించబడినారన్న సంగతికూడా తమకు విధితమేనని దేశ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు అమలు జరుపనివ్వకుండా చూడటమే ఈ సంస్థల లక్ష్యమైనట్లయితే 'బలాన్ని బలంతో" కఠిన కత్తితో ఎదుర్కొనటం తప్ప వేరు మరొక గత్యంతరం లేదని తెలుపుతూ, విద్యార్థుల అల్లర్లను అణచటానికి బలాన్ని ఉపయోగించవలసి రావటం సైనిక ప్రభుత్వానికి మీద దృష్టికరమైన దినమని కూడా నెవిన్ అన్నాడు.

అన్ని సమస్యలకు శాంతి యుతంగా పరిష్కరించాలనే ప్రభుత్వం నిశ్చయించినప్పటికీ. శాంతి భద్రతలను కాపాడటానికి తప్పని సరిగా బలాన్ని ఉపయోగించ వలసిన పరిస్థితి ఏర్పడటం తనకు చాలా విచారాన్ని కలిగించినదని కూడా నెవిన్ అన్నాడు.

విద్యార్థులు తమ శక్తినంతా విద్యాభ్యాసంపైనే కేంద్రీకరించి విద్యావంతులై మాతృదేశ అభివృద్ధికి తమ శక్తిని వినియోగించాలని నెవిన్ ఉద్బోధించారు. [రాయిటర్]

గనులు, ఇంధనాలశాఖ కేంద్ర ఉపమంత్రి నగర పర్యటన

హైదరాబాదు జూలై 9

గనులు, ఇంధనాలశాఖ కేంద్ర ఉపమంత్రి శ్రీ హజార్నవీస్ జూలై 11 వ తేదీ ఉ. 6-20 గంటలకు ముంబాయి నుంచి హైదరాబాదుకు రైలులో వచ్చి అదేరోజు సా 6 గంటలకు గోదావరి ఎక్స్‌ప్రెస్ పోరంగా బాదుకు రైలులేరి వెడతారు. ఆయన హైదరాబాదులో ఉండగా దిల్ కుష్ గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు.

13 కేసులలో బహిరంగవిచారణలు

మే నెలలో ప్రత్యేక పోలీసుశాఖ తృషి

న్యూఢిల్లీ, జూలై 9

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసుశాఖ 1962 మే నెలలో 18 కేసుల విషయంలో బహిరంగ విచారణలు జరిపింది. వలపన్నిలంచం పుచ్చుకుంటుండగా పట్టుకున్న 5 కేసులు కూడా వాటిలో చేరి వున్నాయి.

పదముగ్గురు గెజిటెడ్ ఉద్యోగులతోసహా 180 మంది ప్రభుత్వోద్యోగులు ఆ నేరాలతో సంబంధం కలిగి ఉన్నారు.

ఒక గెజిటెడు ఉద్యోగి 11 మంది యితర ప్రభుత్వోద్యోగులు, ఇద్దరు విడివ్యక్తులకు వాలుగు సంవత్సరాల వరకూ శిక్ష, రు. 4760 రూపాయలు మొత్తం జరిమానా విధించబడాయి. బల్వంతసింగ్ అన్న విడివ్యక్తికి 4 ఏళ్ళ కఠినశిక్ష, రు. 1625 జరిమానా విధించబడ్డాయి. ఆయన పూర్తి చేసిన అనేక దొంగ మనీఆర్డరు ఫారములను పోస్టాఫీసులలో ఏదోవిధంగా ప్రవేశపెట్టి వాటి ఆధారంగా సొమ్ము పుచ్చుకున్నాడు. ఇన్కమ్‌టాక్స్ కమిషనరు ప్రాంతీయ కార్యాలయం అసిస్టెంటు డైరెక్టరు హనుమంగుమా కుమార్ భట్టాచారిజీ. అప్పర్ డివిజను గుమస్తా మనోరంజన్ దత్తాలు రు. 2000 పైగా దుర్వినియోగం చేసినందుకు రెండేళ్ళ కఠినశిక్ష విధించబడింది.

కేంద్రీ పల్లికు వర్క్సుశాఖ సూపరింటెండింగు ఇంజనీరింగు కార్యాలయంలో అప్పర్ డివిజను గుమస్తా బి. పి. భరద్వాజ్ 50 రూపాయలు లంచం తీసుకున్నందుకు 10 నెలలు కఠినశిక్ష. 400 రూపాయలు జరిమానా విధించారు.

వైమానికదళం కాంటీన్ సేల్సుమన్ గులాబాసింగ్ రు. 270 విలువగల స్టోర్సును దుర్వినియోగ పరిచిందుకు రు. 20 0 జరిమానా ఒక సంవత్సరం కఠినశిక్ష విధించబడ్డాయి

లంచగొండితనం, అవినీతి మోసం మొదలైన నేరాలకు 20 మంది ప్రభుత్వోద్యోగులపైన దర్యాప్తు పూర్తిచేసి నేరారోపణ పత్రాలు దాఖలుచేశారు కూర్పురైల్వేకు చెందిన ఒకస్టేషను మాస్టరు 30 రూపాయలు లంచం అడిగి తీసుకుని అధికారిత్యాగ సహాయం చేశారు. పి. పి. డబ్ల్యు డి కి చెందిన ఒక వెల్డరు ఆపీసరు. ఒక కంట్రాక్టరు 60 టన్నులు ఉక్కును దుర్వినియోగం చేశారు.

నలుగురు గెజిటెడు ఉద్యోగులతో సహా 88 మంది ప్రభుత్వోద్యోగులపై ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా చర్యలు తీసుకోడం జరిగింది. వారిలో ఇద్దరిని బర్తరఫ్ చేశారు. నలుగురిని నిర్బంధనుంచి తొలగించారు 69 మంది ప్రభుత్వోద్యోగుల విషయం పరిశీలన చర్యలు తీసుకోడానికి ఆయా శాఖలను కోరడమైనది.

గోదావరి జిల్లా కోస్తాలో తప్పిపోయిన పడవ

హైదరాబాదు జూలై 9

తూర్పు గోదావరిజిల్లాలోని బలుసు తిప్పవద్ద తూర్పు సముద్రతీరాన ఏడుగురు వెళ్ళతోఉన్న ఒకపడవసముద్రములోనికి కటుకొనిపోయి పోయిన గురువారంనాటి నుండి జాడ దొరకట లేదని నేడిచ్చట పోలీసు కార్యాలయానికి సమాచారం చేరింది.

చేపలు పట్టుటకై 47 పడవలు సముద్రంలో వయనిస్తుండ ఈశాన్యం నుండి వీచిన పెద్దగాలికి అవి సముద్రం మధ్యకు ప్రోయడడాయి. రెండు దినాలతర్వాత వాటిలో 46 పడవలు క్షేమంగా ఒడ్డుకు చేరాయి. ఒకదానిజాడ మాత్రం తెలియ లేదు. [పి.టి.ఐ]

శ్రీ వి. ఆర్. గోవిందరాజ్ వివాహ మహోత్సవం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

సికింద్రాబాదు జూలై 9

"ఆంధ్రభూమి" "డెక్కన్ క్రానికల్" సంస్థల జనరల్ మేనేజర్ శ్రీ వి. ఆర్. గోవిందరాజ్‌కు డాక్టర్ పి.యస్. రాజబహదూర్ మొదలియార్ గారి కుమార్తె చి. సౌ. తార్ చలినిని యిచ్చి సికింద్రాబాదు హిందూ బాయిస్ హైస్కూల్ హాలులో నేటి ఉదయం వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగింది.

గవర్నర్ శ్రీ ఖిమ్‌చెన్ సర్దార్ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి రాష్ట్రమంత్రులు పార్లమెంటు సభ్యులు రాష్ట్రశాసన సభ్యులు వ్యాపారస్థులు అధికార అనధికార ప్రముఖులు పలువురు వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

"ఆంధ్రభూమి" మేనేజింగ్ ఎడిటరు శ్రీ కె. ఆర్. నందగోపాల్ "డెక్కన్ క్రానికల్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. వెంకట్రామ్ "డెక్కన్ క్రానికల్" అనుబంధ సంస్థల జనరల్ మేనేజర్ శ్రీ కె. ఆర్. విష్ణు డాక్టర్ కె. ఆర్. విఠల్ రావు అతిథులకు స్వాగతం చెప్పారు.

విత్తనాల అభివృద్ధికి బిల్లు

న్యూఢిల్లీ, జూలై 9

భారతప్రభుత్వపు ప్రత్యేక కార్యదర్శి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చి అధ్యక్షులూ శ్రీ పి. డి. పండిట్ విత్తనాలవ్యాపార క్రమబద్ధీకరణ ప్రభుత్వం ఆహార వ్యవసాయ సంస్థలపుణుల సహాయంతో ఒక చిత్తుబిలును ప్రవేశపెడుతున్నారని బోర్డు సలహాసంఘానికి తెలిపారు.

